**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 02-09-2025 | సంపుటి : 11 | సంచిక : 205 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు వద్దు: ఎస్‌సీఓ సదస్సులో మోదీ పిలుపు

బీజింగ్: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ షాంఘై సహకార సంస్థ సదస్సులో ఉగ్రవాదం, సార్వభౌమాధికారం, పరస్పర సహకారం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పాటించవద్దని సభ్య దేశాలను కోరారు. ఒకరి సార్వభౌమాధికారాన్ని మరొక సభ్యదేశం గౌరవించాలని సూచించారు. భారదేశం గత నాలుగు దశాబ్దాలుగా ఉగ్రవాద బాధిత దేశంగా ఎన్నో కష్టనష్టాలను చవిచూసిందని అన్నారు. గ్లోబల్ నేతలను ఘనంగా స్వాగతించిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.



**ఎస్‌సీఓకు కొత్త నిర్వచనం** ఎస్‌సీఓలో భారతదేశం కీలక భూమిక పోషిస్తుందని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌సీఓకు మోదీ కొత్త నిర్వచనం చెప్పారు. ఎస్ అంటే సెక్యూరిటీ, సీ అంటే కనెక్టివిటీ, ఓ అంటే ఆపర్చునిటీ అని తెలిపారు. భద్రత, అనుసంధానం, అవకాశం అని చెప్పారు. ఇంటర్నేషనల్ నార్త్ సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్ ఏర్పాటు అవసరాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. ఎస్ఓఈ కింద 'సివిలైజేషనల్ డైలాగ్ ఫోరం' ఏర్పాటును పరిశీలించాలని కోరారు.

**పహల్గాం ఉగ్రదాడి ప్రస్తావన** భారత్ నాలుగు దశాబ్దాలుగా ఉగ్రవాద బాధిత దేశంగా ఉందని, ఇటీవలనే ఉగ్రవాద వికృతరూపం పహల్గాంలో తాము చవిచూశామని మోదీ చెప్పారు. అలాంటి విషాద సమయంలో భారత్‌కు బాసటగా నిలిచిన మిత్రదేశాలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు ఆమోదయోగ్యం కాదనే విషయాన్ని సభ్యదేశాలు చాలాస్పష్టంగా, ఏకగ్రీవంగా ప్రకటించాల్సి ఉంటుందన్నారు.'పహల్గాం ఉగ్రదాడి మానవత్వాన్ని నమ్మే ప్రతి ఒక్కరికీ, ప్రతి ఒక్క దేశానికి బహిరంగ సవాలు వంటిది. కొన్ని దేశాలు బహిరంగంగా ఉగ్రదానికి మద్దతు పలుకుతుంటే అది మనకు ఆమోదయోగ్యమవుతుందా అనే ప్రశ్న తలెత్తడం సహజం. మనమంతా ఏకగ్రీవంగా ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకించాలి. మానవత్వం పట్ల ఇది మనకున్న బాధ్యత కూడా' అని మోదీ స్పష్టం చేశారు.

## పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే లక్ష్యం

**సంపద సృష్టించడం ద్వారా సంక్షేమ పథకాలు అమలు**

**రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు**

**అన్నమయ్య జిల్లాలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు**

అన్నమయ్య,సెప్టెంబర్1: రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాయలసీమ ఇక నుంచి రాళ్ల సీమ కాదు. రతనాల సీమ. పేదవాడి జీవితాల్లో వెలుగులు నింపాలనేదే మా లక్ష్యం అన్నారు. సంపద సృష్టించడం చేతనైతే సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే తన ఆశయమన్నారు. ఎవరైనా పింఛను తీసుకోకున్నా తర్వాతి నెల అందిస్తున్నామని చెప్పారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దివ్యాంగురాలు సుమిత్రమ్మకు పింఛన్ డబ్బులు అందించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదు. ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు సాధ్యం. రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయి. 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందన్నారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు కూడా ఎంతో విజ్ఞత చూపించారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారు. దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలక పాత్ర పోషించాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఉన్నత విద్య, ఉపాధి, వ్యాపారాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారు. వైకాపా హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారు. నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తాం. అనర్హులు పింఛను తీసుకోకుండా ప్రజలే ఆపాలి. గత పాలకులు రాయలసీమలో రక్తం పారించారు. మేం వచ్చాక సాగునీరు పారిస్తున్నాం. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే వాళ్లకు చివరి రోజు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కష్టాల్లో ఉన్న మామిడి రైతులను మేం ఆదుకున్నాం. మామిడికాయలు రోడ్డుపై పోసి వైకాపా నేతలు డ్రామాలు ఆడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టేముందు



పదిసార్లు ఆలోచించాలి. కడప, రాజంపేట మీదుగా కోడూరుకు నీళ్లు తీసుకెళ్తాం. రాజంపేటలో వ్యవసాయం తగ్గింది. ఉద్యానపంటలు, డెయిరీ, పశుసంపద బాగా పెరిగింది.' అని చంద్రబాబు అన్నారు. వైకాపా ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ పార్టీ నేతలు మొన్నటివరకు సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారని, అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా.. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపై చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు.

## విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు

**పరిపాలనా దక్షత ఆయనకున్న ప్రత్యేకత**

**చంద్రబాబు 30 ఏళ్ల సిఎం ప్రస్థానంపై పవన్ అభినందనలు**

అమరావతి,సెప్టెంబర్1: పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు. హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ



చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వరలో మేం ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

## అసెంబ్లీలో చర్చకు సిద్ధమా.. వైసీపీ నేతలకు సీఎం చంద్రబాబు సవాల్..

అన్నమయ్య జిల్లా, బోయినపల్లి: సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం బోయినపల్లిలో పర్యటించారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ సారి అన్నమయ్య జిల్లాకు విచ్చేసారు. ప్రజలకు పింఛన్ల పంపిణీ అనంతరం ఆయన ప్రజావేదిక సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా రాజకీయ జీవితంలో ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదు. 30 ఏళ్లుగా ఒక మిషన్‌లా పనిచేస్తూనే ఉన్నా. పేదల జీవితాల్లో వెలుగు నింపాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. మన ప్రభుత్వంలో జీతాలతో పాటు పెన్షన్లు కూడా సకాలంలో ఇస్తున్నాం. అభివృద్ధి జరగాలి.. ఆదాయం పెరగాలి. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తానని అన్నారు.



కొంతమందికి అధికారం ఇస్తే సొంత పనులకు వినియోగించుకున్నారని వైసీపీని ఉద్దేశిస్తూ మాట్లాడారు. సిద్ధం.. సిద్ధం.. అని ఎగిరెగిరిపడ్డారు కదా.. ఇప్పుడు అసెంబ్లీకి వచ్చి అభివృద్ధిపైనా, వివేకా హత్య, గులకరాయి డ్రామాపైనా చర్చకు మీరు సిద్ధమా అని వైసీపీకి సవాల్ విసిరారు.

**ఫేక్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది.. సీఎం** బోయినపల్లి ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు వైసీపీ హయాంలో సంక్షేమ పథకాలు అమలు జరిగిన తీరును ఎండగట్టారు. గత ప్రభుత్వం అర్హులకు పెన్షన్ ఇవ్వకుండా.. వాళ్ల కార్యకర్తలకు ఇచ్చుకున్నారని విమర్శించారు. అన్ని సంక్షేమ పథకాలు వారి కార్యకర్తలు, కావలసిన వారికోసమే ఇచ్చుకున్నారు. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉండేది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదలను దోచుకునేవారు. కానీ, టీడీపీ ఎప్పుడూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే పనిచేసింది. రాష్ట్రంలో ఒక ఫేక్ పార్టీ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తోంది. పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలనేదే నా ఆశయం అని స్పష్టం చేశారు.

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్1: స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది.

## ఈసీపై త్వరలో పెద్ద బాంబు పేలుస్తా..

బిహార్: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి భారత ఎన్నికల సంఘంపై విమర్శలు గుప్పించారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా బిహార్‌లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే.. ఓటు చోరీకి వ్యతిరేకంగా చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర ఇవాళ(సోమవారం) చివరి రోజుకి చేరింది. ఆగస్టు 17న ప్రారంభమైన ఈ యాత్ర ఇవాళ్టి(సెప్టెంబర్ 1న)తో ముగియనుంది. ఓటర్ల జాబితాలో ఈసీ అవకతవకలకు పాల్పడిందని, బీజేపీ అప్రజాస్వామికంగా ఓటు చోరీ చేసిందని ఆరోపిస్తూ.. రాహుల్‌గాంధీ ఈ యాత్రను చేపట్టిన సంగతి తెలిసిందే. యాత్ర చివరి రోజు కావడంతో తేజస్వియాదవ్, కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ, సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేష్ యాదవ్, సీపీఐ నేత దీపాంకర్ భట్టాచార్య, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఓట్ల చోరీపై త్వరలో మరో పెద్ద బాంబు పేలుస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. బాంబును ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఆ బాంబుతో ప్రధాని మోదీ ఇక దేశానికి




తన ముఖాన్ని చూపించలేరని విమర్శించారు. బీజేపీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా.. ప్రవర్తించిందని ఆరోపించారు. ఎవరు ఏ తప్పు చేసిన ఎప్పుడో ఒక సమయంలో దొరికిపోతారని.. ఇప్పుడు ఆ సమయం బీజేపీకి వచ్చిందని స్పష్టం చేశారు. ఓట్ల చోరీలో వాస్తవాలను ప్రజలు తెలుసుకోబోతున్నారని తెలిపారు. కాగా.. ఈ యాత్ర బీహార్‌లో 25 జిల్లాల వ్యాప్తంగా.. 110 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ.. 1300 కిలోమీటర్ల మేర సాగింది.అయితే గతంలో.. కూడా ఈసీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశం మొత్తం దుమారం రేపిన సంగతి తెలిసిందే. బీజేపీకి అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తోందని, అనేక రాష్ట్రాల ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని చెప్పారు. ఈ క్రమంలో బిహార్ ఓటర్ల జాబితా సవరణపై విరుచుకుపడ్డారు. వేలల్లో నకిలీ ఓటర్లు ఉన్నారని, ఒకే ఇంటిలో 80 మంది ఓటర్లు ఉన్నారని ఆరోపించారు.

## తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

**ఆత్మప్రబోధానుసారం ఓటేయండి**

**చంద్రబాబు, జగన్, పవన్‌లకు సిఎం రేవంత్ పిలుపు**

హైదరాబాద్,సెప్టెంబర్1: ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 02-09-2025

## ఇండియా,చైనా సంబంధాలు కొత్త దారి ?

భారత్ నుంచి వచ్చే దిగుమతులపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల భారం అమల్లోకి వచ్చిన కొన్ని గంటల తర్వాత భారత ప్రధాని నరేంద్రమోదీ చైనాలో అడుగు పెట్టారు.ప్రస్తుతం భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వజ్రాలు, రొయ్యలు వంటి వాటిపై 50శాతం సుంకం చెల్లించాల్సి ఉంది.రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటున్నందుకు భారత్‌కు ఈ శిక్ష విధించినట్లు ట్రంప్ చెబుతున్నారు.భారత ఎగుమతుల లక్ష్యాలపై ట్రంప్ సుంకాలు బలమైన శాశ్వత గాయాలను మిగిల్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.ఇలాంటి పరిస్థితుల మధ్య ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన రెండు దేశాల నాయకులు తమ మధ్య వాణిజ్య సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నిస్తున్నారు.అయితే గతంలో ఈ రెండు దేశాల మధ్య సంబంధాల్లో అపనమ్మకం, సరిహద్దు వివాదాలు కీలకంగా ఉన్నాయి.సింపుల్‌గా చెప్పాలంటే, ఈ రెండు దేశాల సంబంధాల్లో ఏం జరుగుతుందనేది ప్రపంచ దేశాలకు ఆసక్తికరంగా మారింది.అమెరికా, పశ్చిమ దేశాలు భావిస్తున్నట్లు చైనాకు వ్యతిరేకంగా భారత్ ఎన్నటికీ ఒక రక్షణ కవచంగా ఉండదు. మోదీ పర్యటన కీలక మలుపును సూచిస్తుంది" అని ఆయన ఆ వ్యాసంలో పేర్కొన్నారు.భారత్, చైనా ప్రపంచ ఆర్థిక శక్తులు. ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో చైనా రెండో స్థానంలో, భారత్ ఐదో స్థానంలో ఉన్నాయి.అయితే భారత్ సాధిస్తున్న 6 శాతం వృద్ధి రేటు, 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 5 ట్రిలియన్ డాలర్ల స్టాక్ మార్కెట్ లాంటి అంశాలు భారత్ 2028కల్లా ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది ప్రపంచంలో అతి పెద్ద రెండు ఆర్థిక వ్యవస్థలైన అమెరికా చైనా ఎలా కలిసి పని చేస్తాయా అని చూస్తున్నప్పుడు.. రెండు, మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిసి ఎలా పని చేస్తాయా అని చూడాల్సిన సమయం వచ్చింది" అని బీజింగ్‌లోని ఉసావా అడ్వైజరీ వ్యవస్థాపకుడు కియాన్ లియు అన్నారు.అయితే ఈ రెండు దేశాల సంబంధాల్లో అనేక సవాళ్లు ఉన్నాయి.2020 జూన్‌లో గాల్వాన్ లోయలో హింసాత్మక సంఘర్షణ, రెండు దేశాల సంబంధాలను గతంలో ఎన్నడూ లేనంత క్షీణ దశకు చేర్చింది.ఇది ఆర్థిక సంబంధాల మీదనే ఎక్కువ ప్రభావం చూపింది. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష విమానాల రాకపోకల్ని నిలిపివేయడం, వీసాలు, పెట్టుబడులు ఆపేయడంతో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం మందగించింది. టిక్‌టాక్ సహా చైనాకు చెందిన 200కి పైగా యాప్‌లను భారత్ నిషేధించింది.పశ్చిమ దేశాల ఆలోచనలకు భిన్నమైన ప్రపంచ దృష్టి కోణాన్ని ప్రదర్శిస్తోన్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో పాల్గొనేందుకు మోదీ చైనా వెళ్లారు. ఇందులో భారత్‌తో పాటు చైనా, పాకిస్తాన్, ఇరాన్, రష్యా సభ్య దేశాలు.గతంలో భారత్ ఈ సంస్థ ప్రాధాన్యాన్ని తక్కువగా అంచనా వేసింది.ఈ సంస్థ కొన్నేళ్ల వరకు గుర్తించదగిన ఫలితాలేవీ సాధించలేదని విమర్శకులు చెబుతున్నారు.2025 జూన్‌లో జరిగిన ఎస్‌సీఓ రక్షణ మంత్రుల సమావేశంలో ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ ప్రకటనలో పహల్గాంలో తీవ్రవాదుల దాడిపై ఎటువంటి ప్రస్తావన లేకపోవడంతో భారత్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది.అయితే దిల్లీ, వాషింగ్టన్ మధ్య సంబంధాలు క్షీణించడంతో భారత్ మళ్లీ షాంఘై సహకార సంస్థ ప్రాధాన్యాన్ని గుర్తించేలా చేసిందని నిపుణులు చెబుతున్నారు.అదే సమయంలో ట్రంప్ సుంకాల దాడితో ఆసియాన్ దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల ప్రాధాన్యాన్ని చైనా గుర్తించింది.2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ చివరిసారిగా జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్‌లను కలిశారు. త్వరలో చైనా, భారత్‌తో త్రైపాక్షిక చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు రష్యన్ రాయబార కార్యాలయ అధికారులు తెలిపారు.చైనా తయారీ నైపుణ్యం, భారత్ సేవా రంగ బలాలు, రష్యా సహజ వనరులను ఉపయోగించుకోవడం ద్వారా ఈ మూడు దేశాలు అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చు" అని బాజపేయీ తన వ్యాసంలో రాశారు.భారత్ ఉత్పత్తి, తయారీ రంగంలో చైనా మీద ఆధారపడుతోంది. ఎందుకంటే భారత్‌లో తయారవుతున్న అనేక వస్తువుల ముడి పదార్థాలు చైనా నుంచే దిగుమతి అవుతున్నాయి. ఆ వస్తువుల మీద దిగుమతి సుంకాలు తక్కువగా ఉండాలని భారత్ ఆశిస్తోంది.చైనా సరఫరా వ్యవస్థలతో ఆగ్నేయాసియా దేశాలు పొందుతున్న ప్రయోజనాలను పొందడంలో భారత్ అనుసరిస్తున్న కఠిన పారిశ్రామిక విధానాలు అడ్డంకిగా మారాయని నిపుణులు చెబుతున్నారు.చైనాతో భారత్ భాగస్వామ్యం కోరుకోవడంలో బలమైన కారణం ఉందని, భారత్ మరిన్ని ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రయత్నిస్తోందని ఆసియా డీకోడెడ్ పరిశోధన సంస్థ వ్యవస్థాపకురాలు ప్రియాంక కిషోర్ అన్నారు.చైనా నుంచి వచ్చే వీసా అభ్యర్థనలను భారత్ త్వరగా ఆమోదించాలి. అప్పుడే ఇది చైనాకు సులభమైన విజయం అవుతుంది. ప్రత్యక్షంగా లేదా పెట్టుబడుల ద్వారా భారత మార్కెట్లలోకి ప్రవేశించాలని చైనా భావిస్తోంది. ఇదే జరిగితే భారత్‌లో తగ్గుతున్న అమెరికన్ పెట్టుబడుల లోటును పూడ్చుకోవచ్చు" అని ప్రియాంక కిషోర్ అభిప్రాయపడ్డారు."140 కోట్ల మందికి తమ ఉత్పత్తులను అమ్మే అవకాశాన్ని బీజింగ్ స్వాగతిస్తుంది" అని ఆమె చెప్పారు.రెండు దేశాల మధ్య సంబంధాల్లో ఉన్న సంక్లిష్టత దృష్ట్యా ఒక్క సమావేశంలోనే ఏదో అద్భుతం జరిగే అవకాశం లేదు. అలాంటి అద్భుతం కోసం ఈ రెండు దేశాలు ఇంకా చాలా దూరం ప్రయాణించాలి.అయితే చైనాలో మోదీ పర్యటన అందుకు అవసరమైన ప్రారంభాన్ని అందిస్తుంది. అంతే కాకుండా భారత్‌కు ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే సంకేతాన్ని వాషింగ్టన్‌కు పంపిస్తుంది.

## క్వాడ్ సమావేశానికి దూరంగా ట్రంప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1,అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సంవత్సరం చివరలో భారతదేశంలో జరగాల్సిన క్వాడ్ సదస్సుకు హాజరు కావడం లేదని ది న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. గత కొన్ని నెలలుగా ట్రంప్‌నకు, భారత ప్రధాని నరేంద్ర మోదీకి మధ్య సంబంధాలు క్షీణించాయని ఈ నివేదికలో పేర్కొన్నారు. ముఖ్యంగా ట్రంప్ 2025లో భారత పర్యటనకు వెళ్తానని చెప్పినప్పటికీ.. తాజాగా వాటిని విరమించుకున్నారని పేర్కొంది. అయితే రెండు దేశాల నుంచి ఇందుకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన ఒక్క రోజు తర్వాతనే క్వాడ్ విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహించారు. ఇందుకు మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఇక ఈ ఏడాది చివరలోనూ భారత్‌లో క్వాడ్ సదస్సు జరగాల్సి ఉంది. ఇందుకు ట్రంప్ హాజరు కాబోతున్నట్లు గతంలోనే ప్రకటించారు. కానీ తాజాగా ఆయన ఈ సమావేశానికి డుమ్మా కొట్టబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ట్రంప్, మోదీల మధ్య సంబంధాలు దెబ్బతినడమే కారణం అని నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మధ్య మే నెలలో జరిగి నాలుగు రోజుల ఘర్షణను తానే ఆపానని ట్రంప్ పలుమార్లు ప్రకటించారు. ఈ వాదనలను ఢిల్లీ తీవ్రంగా ఖండించింది. భారత్-పాక్ కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో దేశం పాత్ర లేదని తేల్చి చెప్పింది.కానీ ట్రంప్ మాత్రం దాదాపు 40 సార్లకు పైనే తాను యుద్ధాన్ని ఆపినట్లు ప్రకటించారు. ట్రంప్ చేస్తున్న ఈ వ్యాఖ్యలపై మోదీ సహనం కోల్పోతున్నట్లు నివేదిక వివరించింది. అలాగే ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై మోదీ స్పందించకపోవడం, అందులోనూ నోబెల్ శాంతి బహుమతికి చతన పేరును నామినేట్ చేయకపోవడంతో మోదీపై కోపం పెంచుకున్నారని కూడా చెప్పింది. ట్రంప్ మొదటి సారి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించినప్పుడు మోదీతో స్నేహం బలంగా ఉందని.. కానీ ఇప్పుడు మాత్రం ఆ బంధం పూర్తిగా క్షీణించిందని తెలిపింది. ముఖ్యంగా సుంకాల విషయంలో కూడా ట్రంప్ భారత్‌పై పక్షపాతం చూపిస్తుండడంతో.. ఆయనకు ముఖం చెల్లడం లేదని అంతా భావిస్తున్నారు.కెనడాలో జరిగిన ఉ7 సదస్సుకు హాజరై తిరిగి వస్తున్నప్పుడు ట్రంప్.. ప్రధాని మోదీతో 35 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడారు. ఈ సదస్సుకు మోదీ కూడా హాజరయ్యారు. ఈ ఇద్దరు నాయకులు సదస్సులో నేరుగా కలుసుకోవాల్సి ఉండగా.. ట్రంప్ ముందుగానే వెళ్లిపోవడంతో.. మోదీ ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు. ఆ కాల్‌లో ట్రంప్, వాషింగ్టన్‌లో ఆగి వెళ్లాలని మోదీని కోరారు. కానీ మోదీ క్రొయేషియాకు షెడ్యూల్ చేసిన పర్యటన ఉన్నందున ఆ అభ్యర్థనను తిరస్కరించారు. ఇక ఆ తర్వాత నుంచి అమెరికా భారత్‌పై సుంకాల విషయంలో గొడవ చేస్తూనే వచ్చింది. చివరకు 50 శాతం సుంకాలు విధించి కక్ష్య సాధిస్తోంది. అలాగే నాలుగు రోజుల క్రితం ట్రంప్ మోదీకి నాలుగు సార్లు ఫోన్ చేయగా.. లిఫ్ట్ చేయడం లేదంటూ వార్తలు వచ్చాయి. దీంతో కూడా ట్రంప్ ముఖం మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యలన్నింటితో భారత్‌తో బంధం క్షీణించగా.. ట్రంప్ ఇండియాకు రావడానికి ఇష్టపడడం లేదని నివేదిక వివరించింది.

## కూటమికి కేజ్రీవాల్ షాక్...

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1, బీహార్ రాష్ట్రానికి జరిగే శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు అత్యంత ముఖ్యంగా మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఏకంగా బీహార్‌లో తిష్ట వేశారు. ఆయన అక్కడ తన సోదరి ప్రియాంక గాంధీతో కలిసి ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ఓటు దొంగ అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులను బీహార్ కు పిలిపించుకొని.. రాహుల్ ఎన్నికల ప్రచారం చేపడుతున్నారు.. ఇది ఎంతవరకు విజయవంతం అవుతుందో తెలియదు గానీ.. జాతీయ మీడియాలో మాత్రం రాహుల్ చేస్తున్న యాత్ర విస్తృతమైన ప్రచారంలో ఉంటున్నది. బీహార్ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించాలని రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్న క్రమంలో.. ఆయనకు గండి కొట్టడానికి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సిద్ధమైనట్టు కనిపిస్తోంది.అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ మొన్నటిదాకా ఇండియా కూటమిలోనే ఉండేది. ఎప్పుడైతే ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో తేడాలు వచ్చాయో.. అప్పటినుంచి ఆప్ ఇండియా కూటమి నుంచి బయటికి వచ్చేసింది. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసింది. తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది. అయితే ఇప్పుడు దీనికి కొనసాగింపుగా బీహార్ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్ రాహుల్ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాటలు దేశ రాజకీయాలలో సంచలనం కలిగిస్తున్నాయి..పరిస్థితులు చూడబోతే బిజెపి కాంగ్రెస్ మధ్య పొత్తు ఉన్నట్టుగా కనిపిస్తున్నాయి. నేషనల్ హెరాల్డ్ కేసు మూతపడింద నిపిస్తోంది. గాంధీ కుటుంబం నుంచి ఒకరు కూడా జైలుకు వెళ్లలేదు. ఫేక్ కేసులలో మేము జైలు శిక్ష అనుభవించాం. 2 జి, బొగ్గు కుంభకోణాల కథ దాదాపు ముగిసినట్టే. కాంగ్రెస్ చాలా విషయాలలో కాంప్రమైజ్ అయిపోయింది. ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. ప్రజాస్వామ్య పరిరక్షణ కేవలం వారి వ్యక్తిగత రక్షణకు మాత్రమే తోడ్పడుతోంది. ఇదంతా కూడా ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కచ్చితంగా వారు న్యాయమైన తీర్పు ఇస్తారని" అరవింద్ వ్యాఖ్యానించారు..అరవింద్ చేసిన వ్యాఖ్యలు ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చకు దారితీసాయి. వాస్తవానికి ఇటీవల కాలంలో రాహుల్ బిజెపిని ఒక ఆట ఆడుకుంటున్నారు. తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ దేశవ్యాప్తంగా చర్చకు కారణమవుతున్నారు. ఇలాంటి క్రమంలో రాహుల్ గాంధీని కార్నర్ చేసి అరవింద్ విమర్శలు చేయడం.. అది కూడా కీలక విషయాలను ప్రస్తావించడంతో కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. అయితే అరవింద్ చేసిన వ్యాఖ్యలు బీహార్ ఎన్నికల్లో ఏ మేరకు ప్రభావం చూపిస్తాయో చూడాల్సి ఉంది. అన్నట్టు అరవింద్ పార్టీ బీహార్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు.

## మంచిర్యాల ఎస్ బీఐ బ్యాంకులో భారీ కుంభకోణం..

### ఏకంగా రూ.13 కోట్లు కాజేసిన సిబ్బంది! 44 మంది అరెస్ట్.

అదిలాబాద్, సెప్టెంబర్ 1,మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బ్రాంచ్ 2లో జరిగిన భారీ మోసం స్థానికంగా సంచలనం సృష్టించింది. బ్రాంక్ క్యాషియర్‌గా పనిచేస్తున్న నరిగె రవీందర్ అనే వ్యక్తి ఏకంగా రూ.13 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు, రూ.1.1 కోట్ల నగదు కాజేసి పరారయ్యాడు. ఆగస్టు 22న జరిగిన అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం తేటతెల్లమైంది. ఇది జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద బ్యాంకు దోపిడీల్లో ఒకటిగా నిలిచింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో చెన్నూరు పట్టణంలో ఒక్కసారిగా హై టెన్షన్ వాతావరణం నెలకొంది.ఎస్‌బీఐ బ్రాంచ్ 2లో 402 మంది ఖాతాదారులకు చెందిన 20.496 కిలోగ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్టు ఇటీవల జరిగిన ఆడిట్‌లో తేలింది. ఈ బంగారం విలువ రూ.12.61 కోట్లు. అంతేకాకుండా రూ.1.10 కోట్ల నగదు కూడా ఆగమైంది. దీంతో మొత్తం మోసం రూ.13.71 కోట్లకు చేరింది. క్యాషియర్ రవీందర్ ఈ మోసాన్ని చివరి 10 నెలల్లో విడతలవారీగా చేపట్టినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఖాతాదారులు బంగారం లోన్‌ల కోసం ఇచ్చిన ఆభరణాలు, నగదు డిపాజిట్‌లను రవీందర్ బ్యాంకు రికార్డుల్లో సరిగ్గా చూపించినా.. గుట్టుచప్పుడుకాకుండా వాటిని తన జేబులోకి మళ్లించుకున్నాడు. ఆ ఆభరణాలను వేరే ప్రైవేటు బ్యాంకుల్లో మళ్లీ తాకట్టు పెట్టి, డబ్బులు దారి మళ్లించినట్టు పోలీసుల విచారణలో తేలింది. ఇలా రోజువారీగా కొంచెం, కొంచెం బంగారు తీసుకెళ్లడం వల్ల ఎవరికీ అనుమానం కలగలేదని పోలీసులు చెబుతున్నారు.రవీందర్ జైపూర్ మండల్‌లోని శెట్ పెల్లి గ్రామానికి చెందినవాడు. బ్రాంచ్‌లో క్యాషియర్‌గా పనిచేస్తూ, ఖాతాదారుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశాడు. ఆడిట్ ప్రారంభమైన ఆగస్టు 22నే అతడు ఫోన్‌ను ఆఫ్ చేసి, పరారయ్యాడు. చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేసిన అనంతరం తదితర సెక్షన్‌ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మొత్తం తొమ్మిది మంది నిందితులపై కేసు దాఖలైంది. ఇందులో రవీందర్ ప్రధాన నిందితుడు. రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ బృందాలు సీసీటీవీ ఫుటేజ్‌లు, ట్రాన్సాక్షన్ లాగ్‌లు, ఫింగర్‌ప్రింట్ ట్రైల్స్‌ను సేకరించించారు. చెన్నూరు పట్టణంలోని చాలా మంది రైతులు, చిన్న వ్యాపారులు ఈ బ్రాంచ్‌లో బంగారం లోన్‌లు తీసుకున్నారు.రామగుండంలో తీవ్ర దుమారం రేపిన చెన్నూరు ఎస్ బీఐ బ్రాంచ్ అధికారుల కుంభకోణం కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేధించారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న బ్యాంక్ క్యాషియర్ రవీందర్ సహా 44 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులలో బ్యాంక్ మేనేజర్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ తో పాటు పలువురు ప్రైవేట్ గోల్డ్ లోన్ కంపెనీ ఉద్యోగులు ఉన్నారు. నిందితుల నుండి మొత్తం 15.237 గ్రాములు బంగారు ఆభరణాలు, ఒక లక్ష 61 వేల 730 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత వారిని మీడియా ముందు హాజరుపర్చారు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. ఆన్లైన్ బెట్టింగ్ కు అలవాటు పడిన ప్రధాన నిందితుడు రవీందర్, తాను పనిచేస్తున్నఎస్ బీఐ లోని 402 గోల్డ్ లోన్ ఖాతాలకు చెందిన 21 కిలోల బంగారు ఆభరణాలను దొంగిలించి వాటిని ప్రైవేటు గోల్డ్ లోన్ కంపెనీలలో తాకట్టు పెట్టినట్లు సీపీ తెలిపారు. ఈ ఆభరణాల తాకట్టుకు పెట్టగా వచ్చిన సొమ్మును రవీందర్.. వారి బంధువులైన 60 మందికి పైగా అకౌంట్లకు బదిలీ చేసినట్టు తెలిపారు. తర్వాత అదే డబ్బును అతను బెట్టింగ్ కోసం వినియోగించినట్టు తెలిపారు.అంతేకాకుండా రవీందర్ మరికొన్ని ఫేక్‌లోన్ అకౌంట్లను కూడా క్రియేట్ చేసి.. సుమారు. 1.58 కోట్లు బ్యాంకు నుండి కాజేసినట్లు గుర్తించారు. నిందితుల నుండి పూర్తిస్థాయి రికవరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. బాధితులందరికీ న్యాయం చేసేలా కృషి చేస్తామని సిపి భరోసా ఇచ్చారు.

## డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ నిషేధం



హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ప్రధాన లక్ష్యంగా, ఆర్టీసీ సంస్థ నూతన చర్యలు చేపడుతోంది. డ్రైవర్లు సెల్‌ఫోన్ వాడకంతో ప్రమాదాలు సంభవిస్తున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని, వాటిని నిరోధించేందుకు సంస్థ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో విధుల్లో ఉన్న ఆర్టీసీ డ్రైవర్లు సెల్‌ఫోన్‌ను వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజా నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి అమలులోకి రానున్నాయి. ప్రాథమికంగా, రాష్ట్రంలోని 11 రీజియన్లలో ఒక్కో డిపోను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. ప్రాజెక్ట్ ఫలితాల ఆధారంగా, దశల వారీగా మిగిలిన అన్ని డిపోల్లో డ్రైవర్లకు సెల్‌ఫోన్ వాడకంపై నిషేధం అమలు చేయనున్నారు. డ్రైవర్ విధుల్లో చేరేముందు, తన సెల్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి, డిపోలోని సెక్యూరిటీ అధికారికి ఆఫీస్ వద్ద డిపాజిట్ చేయాలి. విధులు ముగిసిన తర్వాత మాత్రమే తిరిగి తీసుకోవాల్సి ఉంటుంది. అత్యవసర సందర్భాల్లో డ్రైవర్‌ను సంప్రదించడానికి, ప్రతి డిపోలో ప్రత్యేక సెల్‌ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేస్తారు. ఆ నంబరుకు కాల్ చేసి సమాచారం అందిస్తే, సంబంధిత బస్సు కండక్టర్ ద్వారా డ్రైవర్‌తో సంప్రదించే వీలుంటుంది.ఉట్నూర్ (ఆదిలాబాద్), కామారెడ్డి (నిజామాబాద్), జగిత్యాల (కరీంనగర్), పరకాల (వరంగల్) ఖమ్మం (ఖమ్మం), కూకట్‌పల్లి (సికింద్రాబాద్), ఫరూక్‌నగర్ (హైదరాబాద్), వికారాబాద్ (రంగారెడ్డి), కొల్లాపూర్ (మహబూబ్‌నగర్), సంగారెడ్డి (మెదక్), మిర్యాలగూడ (నల్గొండ).

## ఇక ఆరుకిలోల బియ్యం...

నిజామాబాద్, సెప్టెంబర్ 1,తెలంగాణ ప్రభుత్వం త్వరితగతిన కొత్త రేషన్ కార్డులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో రేషన్ పంపిణీ ప్రక్రియను సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున నిత్యావసర వస్తువులు అందించనున్నారు. ఇదివరకే జూన్ నెలలో మూడు నెలల రేషన్ పంపిణీ పూర్తయినందున.. మళ్లీ సెప్టెంబరు నుంచి సరఫరా షురూ అవుతోంది.అయితే.. ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయని లబ్ధిదారులకు రేషన్ సదుపాయం తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాలో ఈ అంశంపై జిల్లా పౌర సరఫరా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన రిలీజ్ చేశారు. అందులోని వివరాల ప్రకారం.. జిల్లాలో 5.37 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటికి అనుబంధంగా దాదాపు 18.65 లక్షల లబ్ధిదారులు ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ఈ-కేవైసీ ప్రక్రియను 13.19 లక్షల మంది మాత్రమే పూర్తిచేశారు. మిగిలిన వారు సెప్టెంబర్ నెల లోపు తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలను (ఐదు సంవత్సరాల లోపు) ఈ ప్రక్రియ నుండి మినహాయించినట్లు తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులు ఎటువంటి ప్రయాణం అవసరం లేకుండా, తమ సమీప రేషన్ షాప్ నుండే బయోమెట్రిక్ ఆధారంగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కల్పించినట్లు స్పష్టం చేశారు.కేవైసీ చేయడం ద్వారా నకిలీ లబ్ధిదారులని గుర్తించి తొలగించడం, నిజమైన అర్హులకు న్యాయం చేయగలమని అధికారులు చెబుతున్నారు. అలాగే రేషన్ పంపిణీలో పారదర్శకతను పెంపొందించవచ్చని చెప్పారు. డిజిటల్ ఫింగర్ ప్రింట్ ఆధారంగా స్టోర్ చేసే డేటా ద్వారా భవిష్యత్తులో రేషన్‌తో పాటు ఇతర పథకాల ప్రయోజనాలు సులభంగా అందించవచ్చని వివరించారు. ఈ-కేవైసీ పూర్తి చేయని కుటుంబాలకు రేషన్ సౌకర్యం నిలిపివేసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ త్వరలోనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు.



## అంతా గోప్యమే...

హైదరాబాద్, సెప్టెంబర్ 1,తెలంగాణ బిజేపీ లో షోకాజ్ నోటీసులు ఇష్యూ హాట్ టాపిక్ గా మారింది. షోకాస్ నోటీసులు పంచాయతీ బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరింది. బిజెపి రాష్ట్ర అధ్యక్ష జిల్లా పర్యటనలో నేతల మధ్య విభేదాలు బయటపడ్డాయి. అధ్యక్షుడి ముందే బాహా బాహీకి దిగుతున్న జిల్లా నేతలను కంట్రోల్ చేసే పనిలో పడింది రాష్ట్ర నాయకత్వం. ఆ క్రమంలో నోటీసులు ఇచ్చి వివరం తీసుకునే తెలిసే ప్రక్రియకు తెరలేపారు. అలా బిజెపీలో గుట్టు చప్పుడు కాకుండా షోకాస్ నోటీసులు ఇచ్చేసి వివరణలు తీసుకోవటం పార్టీలో తీవ్ర చర్చనియాంశంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలో నేతల బాహాబాహీకి దిగుతున్న నేతలు. తెలంగాణ కాషాయ పార్టీలో వర్గపోరు రోజురోజుకు పెరిగిపోతోంది. ఆఖరికి కొత్త రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలోనే జిల్లా పార్టీ నేతలు బాహాబాహీకి దిగుతున్నారు. ఈ పరిస్థితి చినికి చినికి గాలివానగా మారేలా పరిస్థితి దాపురించిందనే టాక్ నేతల మధ్య నడుస్తోందట. అధ్యక్షుడిగా రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలోనే నేతల మధ్య వర్గ విభేదాలు బయటపడడంతో పార్టీలో చర్చనీయ అంశంగా మారిందట. వర్గపోరును కట్టడి చేసేందుకు సిద్ధమైన పార్టీ నాయకత్వం. రాష్ట్ర బిజెపి చీఫ్ పర్యటనలో బయటపడ్డ వర్గపోరును కట్టడి చేసేందుకు పార్టీ నాయకత్వం నడుము బిగించిందట.

# ఎమ్మెల్యే పేరుతోనే దందాలు

వరంగల్, సెప్టెంబర్ 1, ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు ఇప్పుడు అదే పరిస్థితి ఎదుర్కొంటున్నారంట. ఆ ఎమ్మెల్యే చుట్టూ చేరిన అనుచరగణం తీరుతో ఆయన అభాసుపాలవుతున్నారట. ఇంతకీ ఎవరు ఎమ్మెల్యే నాగరాజుకి ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? ఆయన చుట్టూ జరుగుతున్న గూడుపుఠాణి ఏంటి..? వర్ధన్నపేటలో ఆరూరి రమేష్‌పై విజయం సాధించిన నాగరాజు. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన తొలి ప్రయత్నంలోనే బలమైన బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరు రమేష్‌తో తలపడి గెలిచారు. దాంతో తర్వాత చాలామంది ద్వితీయ శ్రేణి బీఆర్ఎస్ నాయకులు నాగరాజు చెంతన చేరారు. ఎన్నికల ముందు నుంచి నాగరాజు గెలుపు కోసం పని చేసిన నేతలను కాదని తామే అన్నింటా ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రాజకీయంగా తొలి అడుగులు వేస్తున్న నాగరాజును వలస నేతలు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. అంతేకాదు, ఎమ్మెల్యే తమ మాట జవదాటడని చెప్తూ.. ఇష్టారీతిన సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయట. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు తన గ్రామంలోని సివిల్ పంచాయతీలలో తల దూర్చి ఇరువర్గాల నుండి లక్షల రూపాయలను సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో వసూలు చేస్తున్నారట. మరోవైపు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ఎస్సైలు సైతం నిబంధనలను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపణలో వినిపిస్తున్నాయట. వర్ధన్నపేటలో ఓ ఎస్ఐపై కమిషనర్‌కు ఫిర్యాదు. ఎమ్మెల్యే నాగరాజు పోలీస్ కమిషనర్ గా రిటైర్ కావడం, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సంబంధాలు ఉండడంతో? తాము ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో కొంతమంది ఎస్ఐలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారట. వర్ధన్నపేటలో ఓ ఎస్ ఐ, తన పరిధిని అతిక్రమించి స్టేషన్‌కు వచ్చిన బాధితులను బెదిరించడం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పోలీస్ కమిషనర్ కి వరుస ఫిర్యాదులు వెళ్లాయట. దీంతో కొద్ది రోజుల క్రితమే ఆ ఎస్సైపై వరంగల్ పోలీస్ కమిషనర్ బదిలీ వేటు వేశారు. పర్వతగిరి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మరో ఎస్సై అక్రమ ఇసుక రవాణాకి వంత పాడుతూ.. నెలవారి వసూళ్లు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయట. ఎమ్మెల్యే నాగరాజు తమ డిపార్ట్‌మెంట్ నుండే వచ్చారు కాబట్టి?తాము ఏం చేసినా, అడిగేవారు లేరని ప్రచారం చేసుకుంటుండడంతో బాధితులు ఎవరు ఎమ్మెల్యేకు పోలీసుల తీరుపై ఫిర్యాదు చేసేందుకు సాహసించడం లేదనే టాక్ వినిస్తోంది. నాగరాజు గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అనుచరులు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కొండేటి శ్రీధర్ అనుచరులుగా పనిచేసిన హసన్పర్తి, పర్వతగిరి, మడికొండ మండలాలకు చెందిన కొత్తపల్లి నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యే నాగరాజు అనుచరులుగా మారిపోయారు. కొండేటి శ్రీధర్ వెనకే ఉంటూ అక్రమాలకు పాల్పడి కోట్లల్లో వెనకేసుకున్న ఆ నేతలు ఐదేళ్లలో.. కొండేటి శ్రీధర్ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కట్టారనే టాక్ నియోజకవర్గంలో ఉందట. ప్రస్తుతం ఆ నాయకులే ఇప్పుడు నాగరాజు చెంతన చేరారని కాంగ్రెస్ పార్టీ అభిమానులు గుసగుసలాడుకుంటున్నారు. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు సెటిల్మెంట్ల దందాకు తెరలేపి, ఎమ్మెల్యేని కూడా పంచాయతీలు చేయమంటురని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. పంచాయతీ సెటిల్ కావాలంటే? తాను చెప్పినన్ని డబ్బులు ముట్ట చెప్పాలని బెదిరింపులకు దిగుతున్నారట. ఓ నాయకుడు గత ఆరు నెలల కాలంలోనే పంచాయతీ జమానత్ పేరుమీద బాధితుల వద్ద 80 లక్షలకు పైగా వసూలు చేశారట. మరో నాయకుడు, అమాయకుల ఇండ్ల స్థలాలను అసైన్డ్ భూములు అని బెదిరిస్తూ లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తున్నాడట. ఈ విషయంపై కొంతమంది బాధితులు స్వయంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు సైతం చేశారు. అయితే ఇలాంటి వారు ఎమ్మెల్యే సపోర్టుతోనే ఇలా బరితెగించారని గ్రామాలలో చర్చ జరుగుతుంది. అక్రమాలు ఎమ్మెల్యేకి తెలియదంటున్న కాంగ్రెస్ శ్రేణులు. నియోజకవర్గ వ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నాయకులు చేస్తున్న సెటిల్మెంట్లు, ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి రావట్లేదని.. బాధితులు నేరుగా ఎమ్మెల్యే వద్దకు వస్తే, ఆ నాయకులను పార్టీలోంచి వెళ్లగొడతారని కొంతమంది కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకుంటున్నారు. కానీ, తన పేరు బదనాం చేస్తున్న నాయకుల గురించి ఎమ్మెల్యే నాగరాజుకు చెప్పేందుకు మాత్రం నాయకులు ససేమిరా అంటున్నారట. క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలు ఎమ్మెల్యే దృష్టికి రాకపోవడంతోనే కొంతమంది జాదూగాళ్లు గ్రామాలలో రెచ్చిపోతున్నారని సీనియర్ కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. తొలిసారి ఎమ్మెల్యే కావడంతోనే ఎవరిని నమ్మాలో, ఎవరిని తన అనుచరులుగా చేర్చుకోవాలో తెలియక ఎమ్మెల్యే సతమతమవుతున్నారని రాజకీయ పండితులు భావిస్తున్నారు. ఇదే అదనుగా కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు, అధికారులు తమ ఇష్టా రీతిన ప్రవర్తిస్తూ.. ఎమ్మెల్యే నాగరాజు పేరును డీ-ఫేం చేస్తున్నారని అంటున్నారు. ఆ క్రమంలో ఇటీవల ఓ నాయకుని అక్రమ వసూళ్ల దందాపై బాధితులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో? అతనిని దూరం పెట్టినట్లుగా తెలుస్తోంది.

# కోర్టు మెట్లెక్కిన కార్పొరేషన్

ఖమ్మం, సెప్టెంబర్ 1, :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కార్పొరేషన్ వివాదం కోర్టు మెట్లె క్కింది. గిరిజన చట్టాలను, రాజ్యాంగాన్ని అతిక్రమించి ఏకపక్షంగా పాల్వంచ మున్సిపా లిటీ, కొత్తగూడెం మున్సిపాలిటీ, సుజాతనగర్ మండలంలోని 7పంచాయతీలను విలీ నం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడెం ము న్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేశారుదీంతో సమస్యలు సందేహాలు తీర్చకుండా కార్పొరేషన్ ఏర్పాటు పై ఉత్కం ఠ నెలకొంది. ఒకవైపు గత 25 సంవత్సరాలుగా ఏజెన్సీ వివాదంతో పాల్వంచ మున్సి పాలిటీకి ఎన్నికలు నిలిచిపోయాయి. మరోవై పు పూర్తిస్థాయిలో అర్బన్ స్వభావం రానే సుజాతనగర్ మండలాన్ని కార్పొరేషన్ లో కలపడం, ఆ ప్రాంత ప్రజలపై పన్నుల భా రం మోపడమే తప్ప మరొకటి కాదని రాజకీయ విశ్లేషకులు వాదించారు.భౌగోళికంగా చూస్తే పాల్వంచ పట్టణాన్ని ఆనుకొని ఉన్న కేశం పెట్రోల్ బంకు నుంచి కొత్తగూడెంలోని మొర్రేడు బ్రిడ్జి వరకు లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలో ఇరువైపులా రిజర్వ్‌ఫారెస్ట్ ఉండ టం. ఆ ప్రాంతమంతా ఏజెన్సీ పరిధిలో ఉంది. ఆ తర్వాత కొత్తగూడెం మొర్రేడు బ్రిడ్జి అవతలి వైపు నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు కొత్తగూడెం మున్సిపాలిటీగా, పోస్ట్ ఆఫీస్ సెంట ర్ దాటిన తర్వాత చుంచుపల్లి మండ లం ప్రారంభమవుతుంది.ఆ తర్వాత సుజాతనగర్ మండలం లోని సుజాతనగర్ లక్ష్మీదేవి పల్లి మంగపేట తదితర ఏడు పం చాయతీలతో కార్పొరేషన్ ఏర్పాటు కావడం ఏజెన్సీ చట్టాలు అడ్డంకుగా ఉంటాయని నిపుణులు హెచ్చరించారు. వివా దం కోర్టుకు చేరితే పాల్వంచ ము న్సిపాలిటీకి ఎన్నికలు ఎలా దూరమయ్యాయి, కొత్తగూడెం మున్సిపాలిటీకి అదే పరిస్థితి ఉత్పన్నమవుతుందని అభిప్రా యం వ్యక్తం చేశారు.అనుకున్న ప్రకారమే గిరిజన సంఘాల ద్వారా వ్యవహారం కోర్టు కు చేరుతుందని భావించిన తరుణంలో తా జాగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయటం చట్ట విరుద్ధమని, తక్షణమే నిలిపివేయాలంటూ పాల్వంచకు చెందిన ప్ర ముఖ న్యాయవాది సామాజిక కార్యకర్త జె శివరాం ప్రసాద్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు.కొత్తగూడెం కార్పొరేషన్ లో ప్రధానంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల చేర్చడంతో స్థానిక గ్రామస్తులు రాజ్యాంగ, జీవనోపాధి హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు. విలీనం రా జ్యాంగ ఉల్లంఘన, చట్ట విరుద్ధం ఏకపక్షం అన్నారు. 74వ రాజ్యాంగ సవరణ వర్తించని షెడ్యూల్ ప్రాంతాలు కూడా వినేయంలో ఉన్నాయని వివరించారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ పంచాయతీ చట్టం 1996 తో పాటు గిరిజనుల హక్కులను పరిరక్షించే అనేక సుప్రీంకోర్టు తీర్పులను ఉ ల్లంఘిస్తుందని వాదించారు.విలీనం ముందు గ్రామ సభలతో ముందస్తు సంప్రదింపులు నిర్వహించలేదని ప్రజల అభ్యంతరాలను కోరలే దని సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించారని కోర్టుకు నివేదించారు. రిజిస్ట్రీ లేవ నెత్తిన అభ్యంతరాలను తోసిపుచ్చుతూ పి ల్కు నెంబర్ కేటాయించాలని ఆదేశించారు. దీంతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వివాదం కోర్టు పరిధిలో చేరింది. ఫలితంగా పాల్వంచతో పాటు కొత్తగూడ మున్సిపాలిటీకి, సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలకు ఎన్నికలు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది.ఈ అంశాన్ని విజ య క్రాంతి ఆనాడే వెలుగులోకి తెచ్చింది.

# అడ్డగోలుగా మెడికిల్.. వ్యాపారం



నిజామాబాద్, సెప్టెంబర్ 1, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మెడికల్ వ్యాపారం మేత మేస్తుంది .పల్లె పట్టణాల్లో యదేచ్ఛగా విస్తరిస్తూ నిరుపేదలను నిండా ముంచుతుంది. నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా మెడికల్ షాపులను ఏర్పాటు చేసుకుంటూ అర్హత లేని సిబ్బందితో ఫార్మసీలను నడుపుతూ ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారు. వారు చెప్పిందే వేధంగా నిరుపేదలను నమ్మబల్కుతూ వేళల్లో డబ్బులు దండుకుంటున్నారు.నిర్వాహకులు వీరిని చనువుగా చేసుకొని భారీ ఆఫర్లు ఇవ్వడం జరుగుతుంది ఇటు నిరుపేదల నుండి కార్పొరేట్ ఆసుపత్రుల నుండి కమిషన్లు దండుకుంటూ వీరికి పనిగా మారింది ఇదంతా జరుగుతున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉ న్న వైద్యశాఖ తనిఖీ అధికారులు తమకేమీ పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు ప్రతిపక్షం రోజులకు ఒకసారి మెడికల్ షాపులను తనిఖీ చేస్తూ ఎక్స్పైరీ డేట్ ఉన్న మందులను కనుక్కోవడమే కాకుండా వారు నిర్వహిస్తున్న మెడికల్ షాపుల విషయంలో సూక్ష్మంగా పరిశీలించాల్సి ఉంటుంది ఇదేమి పట్టనట్టుగా మెడికల్ షాపు నిర్వాహకులు అందజేసే మామూళ్లకు అలవాటయ్యారు.పలు ప్రైవేట్ ఆస్పత్రి యజమానాలు ధనార్జన దేంగా పెట్టుకుని ఆర్ఎంపి పిఎంపి లను తమ చేతుల్లో ఉంచుకుంటున్నారు. చిన్న పెద్ద ఆస్పత్రుల్లోని తేడా లేకుండా ముందే ధరలను నిర్ణయించుకుని అవసరం లేని పరీక్షలను రాస్తూ ఇటు డాక్టర్లు అటు ఆర్ఎంపి పిఎంపీలు రోగుల బాధితులను నుండి పెద్ద మొత్తంలో దండుకునే పరిస్థితి నెలకొంటుంది. ఆస్పత్రి లో మెడికల్ షాపుల బిల్లు కట్టాలంటే మెడలో ఉన్న బంగారు ఆభరణాలను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది రోజురోజుకు శుద్ధిమిరూస్తున్న వీరీ వ్యాపారం కాస్త నిరుపేదలకు శాపంగా మారుతుంది.నిజాంబాద్ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పల్లెలు పట్టణాల్లో ఇష్ట రాజ్యాంగ మెడికల్ షాపులు వెలుస్తున్నాయి. ఫార్మా సి చేసిన వారే మెడికల్ షాపులు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఫార్మాసిస్టులు లేకుండానే ఎవరు పడితే వారి మెడికల్ షాపులో నిర్వహిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు అంతేకా కుండా రిసెప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నేరుగానే మందులు విక్రయిస్తున్నారు పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇంత జరుగుతున్న డ్రగ్ ఇన్స్పెక్టర్లు మాత్రం తనిఖీలు చేసిన పాపాన పోలేదు ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఏ మందు లు ఇవ్వాలన్న ఏ మందులు వాడాలన్న ఆర్ఎంపి పిఎం పిలదే ఇష్ట రాజ్యాంగ మారింది పల్లెల్లో పట్టణాల్లో ఎక్కడ చూసినా ఆర్ఎంపీ పి ఏం పిలు చెప్పిన మందులే మెడికల్ షాప్ నిర్వాహకులు ప్రజలకు ఇస్తూ దండుకుంటున్నారు అంతేకాకుండా తక్కువ ధర మందులను కూడా ఎక్కువ ధరకు విక్రయించాలంటూ మెడికల్ షాప్ నిర్వాహకులకు ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యులు తెలపడంతో ఎక్కువ ధరలకు విక్రయిస్తూ వచ్చిన కమిషన్ ఆర్ఎంపీ పి.ఎం.పి లకు అందజేస్తూ ధనార్జన దేంగా పనిచేస్తున్నారు ఇప్పటికైనా మెడికల్ షాప్ నిర్వాహకులు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని నిబంధనలను పాటిస్తూ మందులు విక్రయించాలని పలువురు కోరుతున్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులు వైద్యులు ఆర్ఎంపి పిఎంపీలను గాలం వేసి వారి గుప్పిట్లో ఉంచుతున్నారు పేద ప్రజలను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఆసుపత్రిలోకి చేర్పిస్తూ కమిషన్ దందా మీద పనిచేసేలా ప్రవేట్ ఆసుపత్రి కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు దందాను కొనసాగిస్తున్నారు . అంతేకాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో రాసిన మందులను ఆసుపత్రిలోని మెడికల్ లోని కొనుగోలు చేసేలా నిబంధనలు పెడుతూ ధనార్జన ధ్యేయంగా మందులను విక్రయిస్తూ పేద ప్రజల పొట్టగొడుతున్నారని పలువురు మండి పడుతున్నారు. అంతేగాకుండా ఆర్ఎంపీపీ ఎంపీలతో ఒక్కొక్క రోగిని ఆసుపత్రిలో చేర్పిస్తే కమిషన్ దందా మీద ప్రతిరోజు వందల సంఖ్యలో ఆసుపత్రులకు పంపిస్తూ దండుకుంటున్నారు ఎప్పటికైనా వీరిపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు వెలుస్తున్న పట్టినట్టు వ్యవహరిస్తున్నారు జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు అధికారులు పల్లెల్లో పట్టణాల్లో ఎక్కడ చూసినా ఫార్మసిస్టులు లేకుండా విశిష్టను లేకుండా మందులు విక్రయిస్తూ దండుకుంటున్నారు దీంతో జిల్లాలోని అన్ని మెడికల్ షాప్ నిర్వాహకులు మామూలు మత్తులిస్తూ అధికారులు తనిఖీలు చేయకుండా ప్రత్యేక ప్యాకేజీలతో ముడుపులు అందజేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు మాత్రం నిద్రమత్తులో జరుగుతున్నారని పలువురు పేర్కొంటున్నారు ఇప్పటికైనా మామూల మత్తును వదిలి ఉమ్మడి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న మెడికల్ షాప్ లపై దాడులు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# 2050 నాటికి మరింత గ్రేటర్ గా హైదరాబాద్

హైదరాబాద్, సెప్టెంబర్ 1,హైదరాబాద్ భవిష్యత్ వృద్ధిని దృష్టిలో పెట్టుకొని.. దాదాపు 30 వేల ఎకరాల భూమి అవసరమని హెచ్ఎండీఏ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ ఇటీవల వెల్లడించారు. ఆయన ఢిల్లీలో జరిగిన నరెడ్కో సదస్సులో మాట్లాడుతూ.. నగరాన్ని దీర్ఘకాలికంగా విస్తరించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. మాస్టర్ ప్లాన్?2050 రూపకల్పన ప్రస్తుతం జరుగుతోందని.. ఇందులో నగర అభివృద్ధి, పారిశ్రామిక జోన్లు, నివాస అవసరాలు, రవాణా సదుపాయాలు అన్నీ సమగ్రంగా చేర్చుతున్నట్లు ఆయన తెలిపారు. తొలి దశలోనే వెయ్యి ఎకరాల భూసేకరణ అవసరమని.. ఇప్పటికే సంబంధిత నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు.హైదరాబాద్ రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు రీజినల్ రింగ్ రోడ్డు అత్యంత కీలకం కానుంది. ఇది 350 కిలోమీటర్ల పరిధిలో నిర్మించబడి, ఎన్‌హెచ్‌లను అనుసంధానించి, బయటి జిల్లాలకు వేగవంతమైన రాకపోకలు కల్పిస్తుంది. ఈ రోడ్డు పూర్తయితే రాజధాని నగరంపై ఉన్న ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడమే కాకుండా, పరిశ్రమల స్థాపన, గోదాములు, లాజిస్టిక్స్ హబ్‌ల అభివృద్ధికి పెద్ద ఊతమిస్తుంది. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌తో ఈ ప్రాజెక్ట్ సమన్వయం చేయబడుతుందని అధికారులు చెబుతున్నారు.హైదరాబాద్ ఇప్పటికే ఐటీ హబ్‌గా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. అయితే ఈ వృద్ధి మరింత విస్తరించేందుకు ‘ఫోర్త్ సిటీ’(ఫ్యూచర్ సిటీ) అనే కాన్సెప్ట్‌పై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటి వరకు హైదరాబాద్ పరిధిలో హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఫార్మా సిటీ ప్రధాన కేంద్రాలుగా ఉ న్నాయి. ఇకపై ఫోర్త్ సిటీ రూపకల్పన ద్వారా ఐటీ, బయోటెక్, ఎడ్యుకేషన్, స్టార్ట్-అప్ లాబ్‌లు, గ్రీన్ ఎనర్జీ హబ్‌లను ఒకేచోట కలిపే ప్రణాళిక ఉ ందని సమాచారం. ఇది పూర్తయితే.. లక్షలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించబడటమే కాకుండా.. హైదరాబాద్‌ను సస్టైనబుల్ స్మార్ట్ సిటీ మోడల్గా నిలబెట్టనుంది.హైదరాబాద్ విస్తరణలో రోడ్లతో పాటు పర్యావరణ పరిరక్షణ, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, మెట్రో కనెక్టివిటీ కూడా మాస్టర్ ప్లాన్‌లో భాగమని అధికారులు పేర్కొన్నారు. భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని, ఆధునిక పార్కులు, ఆవాస సముదాయాలు, పారిశ్రామిక హబ్‌లు, విద్యా సంస్థలు సమన్వయంతో ఏర్పాటు చేయనున్నారు.

# డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ నిషేధం

హైదరాబాద్, సెప్టెంబర్ 1,ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ప్రధాన లక్ష్యంగా, ఆర్టీసీ సంస్థ నూతన చర్యలు చేపడుతోంది. డ్రైవర్లు సెల్‌ఫోన్ వాడకంతో ప్రమాదాలు సంభవిస్తున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని, వాటిని నిరోధించేందుకు సంస్థ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో విధుల్లో ఉన్న ఆర్టీసీ డ్రైవర్లు సెల్‌ఫోన్‌ను వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజా నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి అమలులోకి రానున్నాయి. ప్రాథమికంగా, రాష్ట్రంలోని 11 రీజియన్లలో ఒక్కో డిపోను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశారు. ప్రాజెక్ట్ ఫలితాల ఆధారంగా, దశల వారీగా మిగిలిన అన్ని డిపోల్లో డ్రైవర్లకు సెల్‌ఫోన్ వాడకంపై నిషేధం అమలు చేయనున్నారు. డ్రైవర్ విధుల్లో చేరేముందు, తన సెల్‌ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి, డిపోలోని సెక్యూరిటీ అధికారికి ఆఫీస్ వద్ద డిపాజిట్ చేయాలి. విధులు ముగిసిన తర్వాత మాత్రమే తిరిగి తీసుకోవాల్సి ఉంటుంది. అత్యవసర సందర్భాల్లో డ్రైవర్‌ను సంప్రదించడానికి, ప్రతి డిపోలో ప్రత్యేక సెల్‌ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేస్తారు. అందిస్తే, సంబంధిత బస్సు కండక్టర్ ద్వారా డ్రైవర్‌తో సంప్రదించే వీలుంటుంది.ఉట్నూర్ (ఆదిలాబాద్), కామారెడ్డి (నిజామాబాద్), జగిత్యాల (కరీంనగర్), పరకాల (వరంగల్) ఖమ్మం (ఖమ్మం), కూకట్‌పల్లి (సికింద్రాబాద్), ఫరూక్‌నగర్ (హైదరాబాద్), వికారాబాద్ (రంగారెడ్డి), కొల్లాపూర్ (మహబూబ్‌నగర్), సంగారెడ్డి (మెదక్), మిర్యాలగూడ (నల్గొండ).

# అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

## విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత

## మరో 1500 మంది వరకు క్షతగాత్రులు



కాబూల్,సెప్టెంబర్1: అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు- ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్ఘానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు- తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు- అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు- సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్హారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. ’అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు-ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు- ఎదుర్కొంటు-న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి’ అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు-ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు- పేర్కొన్నారు.

# హైకోర్టులో మరోమారు కెసిఆర్‌రు చుక్కెదురు

## సిబిఐ విచారణ జరపకుండా ఆపలేమన్న కోర్టు

హైదరాబాద్,సెప్టెంబర్1: హైకోర్టులో కెసిఆర్,హరీష్ రావులకు మరోమారు చుక్కెదురయ్యింది.కాళేశ్వరంపై సీబీఐ విచారణ ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని తెలంగాణ హైకోర్టు తెలిపింది. కాళేశ్వరం నివేదికపై హైకోర్టులో కేసీఆర్, హరీశ్ మరోసారి మెన్షన్ చేశారు . కాళేశ్వరంపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని.... రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పిటిషన్ లో తెలిపారు హరీశ్ తరపు న్యాయవాదులు. ఈ పిటిషన్ ను అత్యవసరంగా విచారించాలని కోరారు. ఈ సందర్బంగా విచారణ జరిపిన హైకోర్టు హరీశ్ పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించింది. సీబీఐ విచారణను ఆపాలంటూ ప్రభుత్వాన్ని తాము ఆదేశించలేమని తెలిపింది. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమంది. తదుపరి విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేసింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ ఎం-కై-÷-వరీ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# త్రిశూల వ్యూహంలో పవన్



విజయవాడ, సెప్టెంబర్ 1,జనసేన ఫ్యూచర్ రాజకీయాల గురించి తన అంతరంగాన్ని బయటపెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. అందుకు టైమ్ ఫిక్స్ చేసుకున్నారు. కేవలం తనకు దశాబ్దంపాటు సమయం ఇవ్వాలని పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు.ఇంతకీ పవన్ అసలు టార్గెట్ వైసీపీ అని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. చీటికి మాటికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ కార్యకర్తలను ఒక్కటే కోరుతున్నారు. దశాబ్దంపాటు కూటమి బంధం బలంగా ఉంటుందని చెబుతున్నారు. దశాబ్ద కాలం తనకు సమయం ఇవ్వాలని, మిమ్మల్ని నాయకులుగా, దేశ నిర్మాణంలో కీలక వ్యక్తులుగా తీర్చిదిద్దే బాధ్యత తనది అని చెప్పుకొచ్చారు. ఈలోగా ఏపీలో అభివృద్ధి ఒక లెవల్‌కి వస్తుందన్నది కొందరు నేతల మాట. పార్టీ కూడా బలంగా తయారు అవుతుందని, అప్పుడు సొంతంగా పోటీ చేయాలన్నది జనసేనాని ఆలోచనగా చెబుతున్నారు. ఈ దశాబ్దం పాటు రాజకీయాలు ఏవిధంగా ఉంటాయన్నది కూడా వివరించారు. దసరా తర్వాత 'త్రిశూల్' కార్యక్రమం మొదలుపెడుతున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా ఆ కార్యక్రమం ఉండబోతుందని వెల్లడించారు. మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్ దిశగా అడుగులు వేస్తున్నారు. గ్రామం మొదలు నియోజకవర్గం, పార్లమెంటు, జిల్లా, రాష్ట్ర స్థాయి బలమైన శక్తిగా పార్టీని ఎదిగించాలన్నది జనసేన ఆలోచన. బాధ్యతలు మోయడంలో కుటుంబాన్ని విస్మరించానని, సినిమాలపై సరిగా దృష్టి పెట్టలేదన్నారు పవన్ కల్యాణ్. అన్నీ వదిలేశానేమో కానీ జన సైనికులు, వీర మహిళలపై సంపూర్ణ దృష్టి పెట్టానన్నారు. దాని ఫలితం దేశంలో ఘనమైన విషయం సాధించామన్నారు. 100 శాతం విజయం సాధించడమంటే ఆశామాషీ కాదన్నారు. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తానన్నారు. దేశ నిర్మాణం కోసం, బలోపేతం కోసం కలిసి అడుగులు వేద్దామన్నారు. అన్నట్లు జనసేన సభకు జాతీయ పార్టీ లుక్ వచ్చింది. పార్టీ కార్యక్రమం కోసం జనసేన కార్యకర్తలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా తరలి వచ్చారు. ఒడిషా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. వారిలో కర్ణాటక కార్యకర్తలు ఆ రాష్ట్ర జెండాను తీసుకొచ్చారు. జనసేన జెండాలతో కలిపి ఆ జెండాను ప్రదర్శించారు. దీంతో పవన్ కల్యాణ్ ఆ జెండాతో పాటు కండువాలను తెప్పించుకుని మెడలో వేసుకుని జెండాను ఊపారు. దీంతో సభ జరుగుతున్న ప్రాంతం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మనం బలహీనపడితే ఏపీలో మళ్లీ అరాచక పాలన వస్తుందని చెప్పకనే చెప్పారు. అందువల్లే కూటమి దశాబ్దంపాటు సాగాలన్నారు. అందుకే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం అవసరమని నొక్కి వక్కానించారు. భాగస్వామ్య పక్షాలతో సమస్యలు తలెత్తితే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. గడచిన ఐదేళ్లు తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా ఏనాడూ కేంద్రం సహాయం కోరలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం: పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా త్రిశూల్ కార్యక్రమం. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తాను. ?

# వాహనదారులకు ఆర్టీఏ మెసేజ్ లు

విజయవాడ, సెప్టెంబర్ 1,"ఏపీలోని వాహనదారులకు ముఖ్యమైన గమనిక.. మీకు డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) ఉందా.. అయితే వెంటనే అందులోని మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి. ఆధార్ ధ్రువీకరణ ద్వారా సెల్ ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి.." అంటూ ఏపీ రవాణా శాఖ నుంచి వాహనదారులకు మెసేజులు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఎవరికి వారే వ్యక్తిగతంగా ఈ పని చేసుకోవచ్చని.. ఇందుకోసం జూజీతీతిలజీష్ట్రజీని.ఐనీల.తిని పోర్టల్‌ను సందర్శించాలని రవాణాశాఖ సంక్షిప్త సందేశాలు పంపిస్తోంది. ఆ పోర్టల్‌లో ఆర్‌సీ, లైసెన్సు వివరాలను మొబైల్ నంబరుతో అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తోంది.ఇదంతా ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం పరివాహన్ సేవ అనే పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. అన్ని రాష్ట్రాల రవాణాశాఖ సేవలను ఇందులోకి మారుస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రవాణా శాఖ సేవలు ఈ ప్రగతి.ఓఆర్‌జీలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందులోని వివరాలను కూడా పరివాహన్‌లోకి మార్చారు. అయితే కొన్ని డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ల వివరాలు అప్‌డేట్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇలాంటి వాటిని వాహనదారులు సొంతంగా ఆధార్ ధ్రువీకరణ ద్వారా అప్‌డేట్ చేసుకోవాలని రవాణా శాఖ సూచిస్తోంది.మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలనుకుంటే వాహనదారులు ముందుగా పరివాహనసేవాస్ అనే పోర్టల్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత పరివాహన్ పేజీలోకి వెళ్లాలి. ఆ పేజీలో పలు రకాల సేవలు ఉంటాయి. అందులో ఏదో ఒక సేవ పైన క్లిక్ చేయగానే అప్‌డేట్ యువర్ మొబైల్ నంబర్ అంటూ స్క్రీన్ మీద వస్తుంది. ఇందులో వాహన్, సారథి అంటూ క్యూఆర్ కోడ్లు, వెబ్‌సైట్ లింకులు దర్శనమిస్తాయి. మొబైల్‌లో అప్‌డేట్ చేసుకునే వారు.. ఖీఖీ కోడ్ స్కాన్ చేసి అప్‌డేట్ చేసుకోవచ్చు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్ ద్వారా అయితే లింక్‌లను క్లిక్ చేసి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక వాహన్, సారథి రెండింటిలోనూ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది.వాహన్‌లో అయితే.. వాహనాల ఆర్సీలను మొబైల్ నంబర్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్, ఛాసిస్, ఇంజిన్ నంబర్ల వివరాలను నింపి.. ఆర్‌సీలోని వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. వ్యాలిడేట్ మీద క్లిక్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఆధార్ కార్డు నంబరు, ఆధార్ కార్డులో ఉన్నట్టుగానే పేరు నమోజు చేయాలి. మొబైల్ నంబరు నమోదు చేసి వెరిఫై మీద క్లిక్ చేయాలి. దీంతో మొబైల్ నంబరు.. ఆర్‌సీకి లింక్ అవుతుంది. అప్పటికే మొబైల్ నంబర్ లింక్ చేసినవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు.మరోవైపు సారథిలో అయితే డ్రైవింగ్ లైసెన్సులను మొబైల్ నంబర్‌తో అప్‌డేట్ చేసుకోవాలి. డ్రైవింగ్ లైసెన్సు నంబరు, పుట్టినరోజు, ఇతరత్రా వివరాలు నమోదు చేయాలి. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. ఆధార్ కార్డు వివరాలు ఎంటర్ చేస్తే.. ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ బటన్ నొక్కితే.. డ్రైవింగ్ లైసెన్సు వివరాలు మొబైల్ నంబర్‌తో లింక్ అవుతాయి. ఇలా చేస్తే భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ బదిలీ సులువుగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు

# తాడిపత్రికి పెద్దిరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 1, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మరోసారి నియోజకవర్గంలోకి అడుగు పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తనను తాడిపత్రి నియోజకవర్గంలోకి అడుగు పెట్టేందుకు పోలీసులు అనుమతించాలని కోరుతున్నారు. ఇప్పటి వరకూ తాను తాడిపత్రికి వెళ్లితీరతానని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి చెబుతున్నారు. ఆయన హైకోర్టుకు వెళ్లారు. అక్కడ సింగిల్ బెంచ్ తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతించినా తర్వాత డివిజన్ బెంచ్ కు పోలీసులు వెళ్లారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళితే శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశముందని చెప్పడంతో డివిజన్ బెంచ్ పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతిని నిరాకరించింది. గతంలో ఇచ్చిన సింగిల్ బెంచ్ ఉత్తర్వులపై స్టే విధించింది. తాడిపత్రిలో టీడీపీ, వైసీపీ పార్టీల మధ్య ఒక విధంగా ఘర్షణ వాతావరణం నెలకొంది. తాడిపత్రి నియోజకవర్గంలోకి వెళ్లేందుకు తనను అనుమతించకపోవడంపై పెద్దారెడ్డి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారంలో ఉండి పోలీసులను అడ్డం పెట్టుకుని తనకు అడ్డుకుంటున్నారని పెద్దారెడ్డి ఆరోపిస్తున్నారు. గత ఎన్నికల్ల తనకు కూడా తాడిపత్రి ప్రజలు ఓట్లు వేశారన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. తాను తన సొంత ఇంటికి వెళ్లేందుకు అనుమతిని కూడా ఇవ్వకుండా పోలీసులతో కుమ్మక్కై ఈ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తుందన్న ఆరోపణలను ఆయన నేరుగా చేస్తున్నారు. ఈ సమయంలో పెద్దారెడ్డి సుప్రీంకోర్టు ఉత్తర్వులతో రెండు, మూడు రోజుల్లో తాడిపత్రికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు అయితే తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే ఆయన బాధితులే అడ్డుకుంటారని హాట్ కామెంట్స్ చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి అనేక అరాచకాలు, అక్రమాలు చేశాడని, గత ప్రభుత్వంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి కోమటికుంట్లలో 180 ఎకరాలు ఆక్రమించుకున్నాడని, తాడిపత్రి అంటే తమకు ఒక దేవాలయం, తాడిపత్రి ప్రజలు తమకు దేవుళ్ళని అంటున్నారు. తాడిపత్రికి మంచి చేశాం కాబట్టే 40 ఏళ్లుగా ప్రజలు తమ కుటుంబాన్ని ఆశీర్వదిస్తున్నారని, గత ప్రభుత్వంలో చేసిన అరాచకాలపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపిస్తున్నారు. మొత్తం మీద మరోసారి తాడిపత్రి టెన్షన్ పోలీసులకు ఇబ్బందికరంగా మారనుంది.

# మరణాల మిస్టరీ...

## 5 నెలల్లో 30 మంది..

గుంటూరు, సెప్టెంబర్ 1, గుంటూరు రూరల్ మండలంలోని తురకపాలెం గ్రామాన్ని వరుస మరణాలు భయపెడుతున్నాయి. 5 నెలల వ్యవధిలో సుమారు 30 మంది చనిపోయారు. దీనిపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయం కాస్త వైద్యాధికారులకు తెలియడంతో.. ప్రస్తుతం వైద్య బృందాలు గ్రామంలో పర్యటిస్తున్నాయి. అలానే ఎపిడిమిక్ బృందంతోపాటు గుంటూరు మెడికల్ కాలేజీకి చెందిన వైద్యబృందం కూడా ప్రస్తుతం గ్రామంలో పర్యటిస్తోంది. మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లిన వైద్య బృందం.. బాధితు కుటుంబ సభ్యుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ మరణాలకు కారణం దోమకాటా.. లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో కూడా పరిశోధిస్తున్నారు. బ్లడ్ టెస్ట్, నీటి పరీక్షల ఫలితాలు వస్తే.. ఈ వరుస మరణాలకు కారణం తెలిసే అవకాశం ఉందని భావిస్తున్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ.. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న వారు ఉన్నట్లుండి అనారోగ్యానికి గురవుతున్నారు. అలాంటి వారిని ఆస్పత్రులకు తరలించినా ప్రయోజనం లేకుండా పోతుందని బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించారు. వరుస మరణాలకు కారణం తెలియక గ్రామాస్తులు భయపడుతున్నారు. అలానే గ్రామస్తులు చనిపోవడానికి కొత్త వైరస్ లేదా బ్యాక్టీరియా కారణమా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఈ సమస్య మీద దృష్టి సారించింది. సమస్యకు కారణాలు తెలుసుకునేందుకు శుక్ర, శని వారాల్లో.. ఎపిడిమిక్ సెల్ ద్వారా గ్రామంలో సర్వే నిర్వహించారు. అది ఇంకా కొనసాగుతుంది. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను కలిసి.. ఎలా చనిపోయారు.. మృతి చెందడానికి ముందు వారు ఎదుర్కొన్న అనారోగ్య సమస్యల గురించి పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకుంటున్నారు. ముందస్తు జాగ్రత్తగా వ్యాధి అనుమానిత కుటుంబ సభ్యుల నుంచి రక్తనమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపారు. అలానే గ్రామంలో మంచినీటి నమూనాలను కూడా సేకరించి టెస్ట్ చేస్తున్నారు.చనిపోయిన వారిలో కొందరు దోమ కాటు వల్ల అనారోగ్యం బారిన పడ్డారని బాధిత కుటుంబ సభ్యుల తెలిపారు. దోమ కుట్టిన దగ్గర బొబ్బలు వచ్చాయని... అనంతరం వారు చనిపోయారని తెలిపారు. అలానే చనిపోయిన వారిలో కొందరికి చీప్ లిక్కర్ అలవాటు కూడా ఉందని తేలిసింది. చనిపోయిన వారిలో ఎవరి మీద అయిన దీని ప్రభావం ఏమైనా ఉందా అనే అంశాన్ని నిర్ధారించాల్సి ఉంది. అయితే మరణాలకు వైరస్, బ్యాక్టీరియా జ్వరాలు కారణం కాదని వైద్య బృందాలు తమ ప్రాథమిక పరిశీలనలో వెల్లడైనట్లు తెలిసింది.చనిపోయిన వారిలో పురుషులే అధికంగా ఉన్నారని తెలిపారు. ఇక వీరిలో 65 ఏళ్లు పైబడిన వారు ఆరుగురు ఉండగా.. మిగతా వారంతా 60 ఏళ్ల లోపే వారని తెలిపారు. ఈ మరణాలకు జీవనశైలి వ్యాధులు కూడా కారణమని కొందరు నిపుణుల అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ మరణాల మిస్టరీకి అసలైన కారణాలు ఏమిటో తెలియాల్సి ఉంది. రెండు రోజుల్లో రక్తనమూనాలు, నీటి నమూనాల పరీక్ష ఫలితాలు వైద్య ఆరోగ్య శాఖకు అందుతాయని తెలిసింది. ఇవి వస్తేనే మరణాల మిస్టరీ వీడేందుకు అవకాశం ఉంది అంటున్నారు.

# ఒక నెల ముందే ఇంటర్ పరీక్షలు

విజయవాడ, సెప్టెంబర్ 1, ఏపీలో ఇంటర్ బోర్డు సంస్కరణలకు సిద్ధపడుతోంది. ముఖ్యంగా పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పరీక్ష వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు నిర్ణయించింది. సాధారణంగా ఇంటర్ పరీక్షలు అంటేనే మార్చిలో నిర్వహిస్తూ వస్తుంటారు. కానీ ఈసారి మాత్రం ఫిబ్రవరిలోనే నిర్వహించాలని నిర్ణయించడం విశేషం. సీబీఎస్ఈ తో పాటు స్టేట్ సిలబస్ కు సంబంధించి ఒక నెల ముందుగానే పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించడం విశేషం. ఫిబ్రవరిలోనే పరీక్షలు పూర్తిచేసి.. ఏప్రిల్ నుంచి కొత్త అకడమిక్ ఈయర్ ప్రారంభించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే తరగతులు ప్రారంభించిన సంగతి తెలిసిందే.పరీక్ష విధానంలో కూడా సమూల మార్పులు తీసుకురానుంది ఇంటర్ బోర్డు. మొదట సైన్స్ విద్యార్థులకు గ్రూప్ సబ్జెక్టులతో పరీక్షలు ప్రారంభం అవుతాయి. రోజుకు ఒక్క సబ్జెక్టు పరీక్ష ఉంటుంది. గతంలో ఎంపీసీ అభ్యర్థులకు ఏదైనా సబ్జెక్టు పరీక్ష ఉన్నప్పుడు.. అదేరోజు బైపిసి, ఆర్ట్స్ గ్రూపుల వారికి ఇతర సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించేవారు. ఇప్పుడు మాత్రం ఎంపీసీ అభ్యర్థులకు గణితం పరీక్ష ఉంటే.. ఆరోజు ఆ సబ్జెక్టు ఒక్కటే ఉంటుంది. మరోవైపు ఎం బైపీసీ గ్రూపును తీసుకురావడంతో ఎంపీసీ విద్యార్థులు సైతం జీవశాస్త్రం చదివే అవకాశం వచ్చింది. అందుకే ఒకరోజు ఒకే పరీక్ష పెట్టారు. సైన్స్ గ్రూప్ సబ్జెక్టులన్నీ పూర్తయిన తర్వాతే.. చివరిలో లాంగ్వేజ్ సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు ఉంటాయి. అనంతరం ఆర్ట్స్ గ్రూపు పరీక్షలు ప్రారంభం అవుతాయి. అయితే ఫిబ్రవరిలో పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న దృష్ట్యా.. జనవరిలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటర్ బోర్డు సంస్కరణల దిశగా అడుగులు వేసింది. ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్లో అనేక సంస్కరణలు తెచ్చింది. పూర్తిగా ఎస్సీఈఆర్టీ సిలబస్ను అమలు చేశారు. ఎం బైపీసీ, జీవశాస్త్రంతో ఎంపీసీ చదువుకునే అవకాశాన్ని సైతం కల్పించారు. ఆర్ట్స్ విద్యార్థులకు సైతం సైన్స్ సబ్జెక్టులు ఎంచుకునే ఆప్షన్ కూడా ఇచ్చారు.

# కోనసీమలో ట్రాన్స్ ఫర్మర్ల మాయం

కాకినాడ, సెప్టెంబర్ 1, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ట్రాన్స్‌కోలో అవినీతి రాజ్యమేలుతోంది. లైన్‌మెన్లు, సిబ్బంది ప్రతీ పనిలోనూ మాముళ్లను దండుకోవడంలో నిమగ్నమవుతున్నారన్న ఆరోపణలపై అధికారులు చేపట్టిన విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.. టిడ్కో భవనాల వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 ట్రాన్స్ఫార్మర్లనే లేపేసి ఆపై అక్కడ ఎందుకు పనికి రాని డొక్కు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టారని ఆరోపణలున్నాయి. దర్యాప్తు ప్రారంభించిన అధికారులు ఒక్కొక్కటి వెలికి తీస్తున్నారు. అయితే తవ్వే కొద్దీ ట్రాన్స్‌కో సిబ్బంది అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.. దీంతో ఇప్పటికే ఇద్దరు లైన్‌మెన్లపై చర్యలు చేపట్టిన అధికారులు ఇంకా ఆరోపణలు ఎదుర్కోంటున్న పలువురిపై విచారణ చేపట్టారు.అమలాపురం పురపాలక పరిధిలోని సుమారు 1300 కుటుంబాలకు బోడసకుర్రు గ్రామంలో టిడ్కో భవనాలను నిర్మించి ఇచ్చింది ప్రభుత్వం ఇక్కడ లో విద్యుత్తు సరఫరా నిమిత్తం సుమారు 24 ట్రాన్స్ఫార్మర్లను అప్పట్లో ఏర్పాటు చేశారు. ఇవి పూర్తి నాణ్యతతో కూడిన టాటా సంస్థకు చెందిన ఫైవ్ స్టార్ రేటింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు.. అయితే వీటిని తొలగించి వాటి స్థానంలో పాతకాలపు ఎందుకు పనికి రాని స్టెప్‌డౌన్ ట్రాన్స్‌ఫార్మర్లను గుట్టుచప్పుడు కాకుండా బిగించి వాటిని అమ్మేసుకున్నారన్న ఆరోపణల మధ్య దర్యాప్తు చేపట్టారు అధికారులు.. అయితే ఇక్కడ తొలగించిన వాటిని ఆక్వాచెరువులకోసం అమ్మేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.. అయితే దీనిపై మరింత సమగ్ర విచారణ చేపట్టి బాద్యులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు..అనధికార లే అవుట్ల నుంచి అక్రమ ఆక్వా చెరువుల వరకు అక్రమాలకు తెరతీశారు సిబ్బంది.. ప్రభుత్వ నిభందనలు ఇది అక్రమమని తెలిసినా కూడా ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేసి భారీగా డబ్బులు తీసుకున్న ఉదంతాలు బయటకు వచ్చాయి.. ముమ్మిడివరంలోని అనాతవరం వద్ద ఓ అనధికార లేఅవుట్‌లో రమేష్ అనే లైన్‌మేన్ మూడు విద్యుత్తు స్తంభాలను నిలబెట్టడమేకాదు వాటికి కండకర్లను ఏర్పాటు చేసి ఆపై ట్రాన్స్‌ఫార్మర్ బిగించాడు. దీనికోసం సదరు లే అవుట్ దారునుంచి భారీ స్థాయిలో డబ్బులు తీసుకుని ఈ అక్రమాలకు పాల్పడ్డాడు. అయితే దీనిపై ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు సదరు లైన్‌మేన్ రమేష్‌ను సస్పెండ్ చేశారు.అనధికార లే అవుట్లుకు, అక్రమ ఆక్వాచెరువులకు అడ్డగోలు కనెక్షన్లుతో దండుకోవడమే కాక ప్రతీ పనికి లంచాలు డిమాండ్ చేస్తున్న కామనగరువుకు చెందిన మరో లైన్‌మేన్ పినిపే శ్రీనుపై రూ.20 వేలు డిమాండ్ చేశాడని అధికారులకు పిర్యాదు అందింది.. సదరు లైన్‌మేన్‌పై అనేక అవినీతి ఆరోపణలు రాగా ఇతన్ని గతంలో సస్పెండ్ చేశారు. తీరప్రాంతాల్లో ఆక్వాచెరువుల వద్ద అడ్డగోలుగా అక్రమ విద్యుత్తు కనెక్షన్లు వచ్చేలా చేసి భారీ స్థాయిలోఅక్రమార్జన చేశాడన్న ఆరోపణలు ఇతనిపై ఉన్నాయి. కామనగరువు పంచాయితీ పరిధిలో లైన్‌మేన్‌గా పనిచేస్తున్న శ్రీను భారీ స్థాయిలో అక్రమార్జన చేశాడన్న ఆరోపణలపై విచారణ జరుగుతోంది.. ఇదేవిధంగా అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విద్యుత్తుశాఖలో లంచం లేదనిదే ఏపని జరడం లేదని పలువురు ఫిర్యాదులు చేయడంలపై జిల్లాలోని పలువురు ట్రాన్స్‌కో ఏఈలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

# ఫ్లోటింగ్ బోట్... డబుల్ డెక్కర్

## 250 రూపాయలకే 24 గంటలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 1,రాజకీయాల్లో ప్రభుత్వాల పని తీరుపై రకరకాలుగా చర్చ నడుస్తుంటుంది. పాలకుల తీరు, విధానాలపై కూడా ప్రజలు చర్చించుకుంటారు. నేతల సమర్థతపై మాట్లాడుతుంటారు. ఇప్పుడు ఏపీలో అటువంటి చర్చ ఒకటి నడుస్తోంది. విశాఖలో పర్యాటకుల కోసం డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసింది ఏపీ పర్యాటక శాఖ. ఈరోజే ఆ బస్సులను ప్రారంభించారు ఏపీ సీఎం చంద్రబాబు. విశాఖ నగరంలో పర్యాటకుల కోసం ప్రత్యేకంగా తిరిగే ఈ డబుల్ డెక్కర్ బస్సుల్లో.. 24 గంటల ప్రయాణానికి కేవలం 250 రూపాయల టికెట్ నిర్ధారించారు. అయితే రోజంతా ఈ డబుల్ డెక్కర్ లో ప్రయాణానికి తొలుత 500 రూపాయలుగా పర్యాటకశాఖ టికెట్ ధరగా నిర్ణయించింది. కానీ చంద్రబాబు ప్రారంభోత్సవం చేసిన అనంతరం.. దానిని సగానికి తగ్గించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. మిగతా 250 రూపాయల టికెట్ ధరను ప్రభుత్వ భరిస్తుందని.. పర్యాటకులకు రాయితీ కింద అందిస్తామని ప్రకటన చేశారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యాటక విధానం ఒకటి ఎక్కువమంది గుర్తు చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో విశాఖ బీచ్ లో పర్యాటక అభివృద్ధికి సంబంధించిన ఏర్పాట్లు జరిగాయి. ఆర్కే బీచ్ లో సుమారు నాలుగు కోట్ల రూపాయల ఖర్చుతో.. సముద్రపు అలలపై తెలియాడే చిన్న ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయించారు. అది తీరం నుంచి సుమారు 100 నుంచి 200 అడుగుల సముద్రంలో నీళ్లపై తెలియాడుతూ ఉంటుంది. అయితే అది మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలింది. ఏర్పాటు చేసిన రెండు రోజులకే ముక్కలు ముక్కలుగా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాన్ని బయటపెట్టింది. కేరళ తీరంలో ఉండే ఈ ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ను ఏపీకి పరిచయం చేశారు జగన్. కానీ కేరళలో అలల తాకిడి తక్కువగా ఉంటుంది. అక్కడైతే సరిపోతుంది కానీ విశాఖలో.. అలలు ప్రమాదకరంగా ఉంటాయి. ఓవైపు ఇక్కడి అలలు ప్రమాదకరం అని బోర్డులు ఉండగా.. దాని చెంతనే ఈ ఫ్లోటింగ్ బ్రిడ్జి అప్పట్లో ఏర్పాటు చేయడం కూడా విమర్శలకు తావిచ్చింది. అప్పట్లో ఫ్లోటింగ్ బ్రిడ్జికి ప్రభుత్వం కేటాయించిన నిధులు నీటి పాలయ్యాయి.తాజాగా విశాఖలో పర్యాటక ప్రాంతాలన్నీ కలుపుతూ ఈ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసింది ఏపీ ప్రభుత్వం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు వ్యాపించి ఉంది. దారి పొడవునా ఎన్నెన్నో బీచ్ పార్కులు, వ్యూ పాయింట్స్ ఎన్నో ఉన్నాయి. వాటన్నింటినీ సందర్శించడానికి వీలుగా సీఎం చంద్రబాబు సూచనల మేరకు పర్యాటకశాఖ డబుల్ డెక్కర్ బస్సులను ఏర్పాటు చేసింది. వీటికి వచ్చే ఆదరణబట్టి మరిన్ని బస్సులు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. విశాఖ ప్రజలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు.. ఈ డబ్బులు డెక్కర్ బస్సుల్లో బీచ్ పార్కులు చూసేందుకు అవకాశం కలుగుతుంది. జగన్ నాలుగు కోట్ల రూపాయలతో ఫ్లోటింగ్ బ్రిడ్జి ఏర్పాటు చేయగా.. రెండు రోజులకే ముక్కలయింది. కానీ చంద్రబాబు అదే నాలుగు కోట్ల రూపాయలతో రెండు డబుల్ డెక్కర్ బస్సులను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు. తొలి రోజే దీనికి విశేష ఆదరణ లభించింది. అందుకే ఇప్పుడు జగన్ విధానం వర్సెస్ చంద్రబాబు విధానం అన్నట్టు పోటీ నడుస్తోంది. తప్పకుండా డబ్బులు డెక్కర్ వైపే అందరూ మొగ్గు చూపుతారు కూడా. ఎందుకంటే ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసిన రెండు రోజులకే అది ముక్కలైంది కనుక..విశాఖను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఇప్పటికే అక్కడ పర్యాటక స్థలాలు ఎన్నో ఉన్నాయి. పెద్ద ఎత్తున విశాఖకు పర్యాటకులు వస్తుంటారు. దీంతో వారికి మరింతగా సౌలభ్యత కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సుల పేరిట రెండు డబుల్ డెక్కర్ బస్సులు ఏర్పాటు చేయగా.. వాటిని ఈరోజు సీఎం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ఆ బస్సులోనే ప్రయాణించారు.

# పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?



ఒక ప్రాకృతిక ఆహారం, దీని వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తేలికైన ఆహారంగా గుర్తించబడుతూ, జీర్ణ వ్యవస్థను శుభ్రపరచడం, శరీరానికి తేమను అందించడం వంటి గుణాలను కలిగి ఉంటుంది. అయితే, కొందరు పొట్లకాయ తిన్న తర్వాత కొన్ని ఆహారాలను తినటం వల్ల అసౌకర్యాలు లేదా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు పాల ఉత్పత్తులు పొట్లకాయను తిన్న వెంటనే పాలు లేదా పాలతో తయారైన పదార్థాలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావచ్చు. పొట్లకాయలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల పాలతో కలిసినప్పుడు అసౌకర్యం కలుగుతుంది. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" సిట్రస్ ఫ్రూట్స్ నిమ్మకాయ, సీతాఫలం, మామిడిపండు వంటి పండ్లు పొట్లకాయ తిన్న వెంటనే తీసుకోవడం మంచిది కాదు. ఈ ఆహారాలు పొట్లకాయ జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించి, అమ్లత్వాన్ని పెంచుతాయి. మాంసం – పెరుగు జీర్ణ సమస్యలతో బాధపడే వారికి పొట్లకాయ తిన్న వెంటనే మాంసం, పెరుగు తినడం ప్రమాదకరమని చెబుతారు. వీటిలో రుచికి ఉపయోగించే మసాలాలు పొట్లకాయలోని తేలికతను తగ్గిస్తాయి. పొట్లకాయ తిన్న తర్వాత మజ్జిగ లేదా అత్యంత పులుపు కలిగిన పదార్థాలు తినడం వల్ల గ్యాస్ సమస్యలు రావచ్చు. దీనివల్ల జీర్ణ వ్యవస్థకు ఇబ్బంది కలుగుతుంది. "హాబీణజీతీ జూజీబితివనిబిబ: షుగర్ పేషెంట్స్‌కు ఈ ఫ్రూట్స్ యమ డేంజర్.. తినేముందు ఒక్కసారి ఆలోచించండి.." దుర్భాషలాడారంటూ కొడాలి నానిపై మహిళ ఫిర్యాదు ।బీ జీర్ణ సమస్యలు పొట్లకాయ తిన్న వెంటనే పైపైన గానీ, లోపల గానీ సమతుల్య ఆహారం తీసుకోకపోతే గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ఆహారాలను పొట్లకాయతో కలిపి తింటే శరీరంలో రసాయన ప్రక్రియలు సమతుల్యత కోల్పోయి జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. పొట్లకాయ తక్కువ ఉష్ణోగ్రత కలిగిన ఆహారం కాబట్టి, దీని తర్వాత అధిక ఉష్ణోగ్రత కలిగిన ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేయదు. సురక్షితమైన ఆహార సూచనలు పొట్లకాయ తిన్న తర్వాత కొద్దిగా తేలికైన ఆహారం తీసుకోవాలి. పప్పు సారాలు, తక్కువ మసాలా ఉన్న కూరలు తీసుకోవడం ఉత్తమం, పొట్లకాయ తిన్న తర్వాత తక్కువగా నీరు తాగడం మంచిది. కానీ అధిక తేలికపాటి పిండిపదార్థాలు రోటీలు, ఉప్మా వంటి తేలికపాటి ఆహారాలు తినడం వల్ల శరీరానికి మంచి పోషణ దొరుకుతుంది. పొట్లకాయ తిన్న తర్వాత ఏ ఆహారాన్ని తినాలో, ఏది మానుకోవాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలో జీర్ణ ప్రక్రియల సమతుల్యతను ఉంచడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. పై సూచనలు పాటించడం ద్వారా పొట్లకాయ తినడం వల్ల కలిగే పూర్తి ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు

# బియ్యం కడిగిన నీళ్ళు పారబోస్తున్నారా? ఇవి తెలుసుకోండి!


చాలామంది బియ్యం కడిగిన నీళ్లను పారబోస్తూ ఉంటారు. అయితే బియ్యం కడిగిన నీళ్లు పారబోయడం కంటే ఆ నీటిని ఉపయోగించుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్లల్లో బోలెడన్ని పోషకాలు ఉంటాయని ముఖ్యంగా బీ విటమిన్, ఈ విటమిన్, ఫాస్ఫరస్, పొటాషియంతో పాటు కొద్దిపాటి గంజి కూడా ఉంటుందని చెబుతున్నారు. బియ్యం కడిగిన నీళ్ళతో బోలెడు ప్రయోజనాలు బియ్యం కడిగిన నీళ్లను ఉపయోగించడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని, ఇది మన జుట్టుకు కూడా మంచి ప్రయోజనాలను చేకూరుస్తుందని చెబుతున్నారు. మన ప్రధాన ఆహారమైన అన్నం వండేందుకు బియ్యాన్ని కడిగినప్పుడు ఆ కడిగిన నీటిని సహజంగా మనం పారబోస్తాము .అయితే అలా పారబోయకుండా ఆ నీటిని మళ్లీ మనం ఉపయోగించుకోవడం వల్ల లాభాలు చేకూరుతాయి. "నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి" జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ముఖ్యంగా మన జుట్టు ఆరోగ్యానికి బియ్యం కడిగిన నీళ్లు ఉపయోగపడతాయి.బియ్యం కడిగిన నీళ్లల్లో ఉండే అమైనో ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజాలు మన జుట్టు సంరక్షణకు ఎంతగానో దోహదం చేస్తాయి. శుభ్రంగా తల స్నానం చేసిన తర్వాత జుట్టు పైన బియ్యం కడిగిన నీళ్లను పోసి మసాజ్ చేసుకుంటే అందులో ఉండే పోషకాలు మన జుట్టు కుదుళ్ళకు అందుతాయి. దీనివల్ల జుట్టు ఊడిపోవడం, చిట్లిపోవడం, సున్నితంగా మారడం వంటి సమస్యలు తగ్గుతాయి. చర్మ ఆరోగ్యం కోసం బియ్యం కడిగిన నీళ్లు అంతేకాదు మన జుట్టు కూడా నిగారింపును సొంతం చేసుకుంటుంది. బియ్యం కడిగిన నీళ్లలో ఇనోసిటాల్, ఫిట్కి ఆసిడ్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మన చర్మాన్ని మృదువుగా మెరిసేలా చేస్తాయి. ముఖ్యంగా చర్మం రక్షించి తేమను ఇచ్చి చర్మం వాపును తగ్గిస్తాయి చర్మానికి



బియ్యం కడిగిన నీళ్లు ఎంతో మంచిది. ఇక బియ్యం కడిగిన నీళ్లను మరిగించి వాటిని తాగితే అవి మన జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మలబద్దకాన్ని అజీర్తిని నివారిస్తాయి. బియ్యం కడిగిన నీళ్లతో ఆరోగ్య ప్రయోజనాలిలా బియ్యం కడిగిన నీళ్లలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. ఈ నీటిని మరిగించి తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కాబట్టి బరువు తగ్గడానికి కూడా ఇది దోహదం చేస్తుంది. బియ్యం కడిగిన నీళ్లు గుండె ఆరోగ్యానికి మంచి చేస్తాయి. రక్తపోటును తగ్గిస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి కూడా ఉపయోగపడతాయి. మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తాయి. ఇంతకుముందు అన్నాన్ని వండేటప్పుడు గంజిని వార్చి ఆ గంజిని తాగే వాళ్ళు. గంజిని తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన శక్తి రావడమే కాక ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగేవి.

# అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!

ప్రస్తుతం చాలామంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య హైబీపీ. ప్రపంచంలో సగానికి పైగా జనం హైబీపీతో బాధపడుతున్నారు. మన జీవనశైలి విధానం, విపరీతమైన పని ఒత్తిడి, మన ఆహారపు అలవాట్లు వెరసి చాలామంది హై బీపీ బారిన పడుతున్నారు. హై బీపీ కారణంగా గుండె జబ్బులు, మూత్రపిండాలు దెబ్బ తినడం, పక్షవాతం వంటి అనేక సమస్యలతో ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు. హై బీపీ ఉన్నవారు జాగ్రత్త ఇక హై బీపీని తగ్గించుకొని నార్మల్ గా జీవించాలంటే డాక్టర్లు సూచించిన మందులు వాడడంతో పాటు మన జీవనశైలిని కచ్చితంగా మార్చుకోవాలి. హైబీపీ ని కంట్రోల్ చేసుకోవడానికి మన ఆహారపు అలవాట్ల విషయంలో కూడా జాగ్రత్తలు వహించాలి. మరి హై బీపీ ఉన్నవారు ఆహారం విషయంలో మార్చుకోవాల్సిందేమిటి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" హై బీపీ తగ్గించే ఆహారాలు హై బీపీ తో బాధపడేవారు ఉప్పు, కారాన్ని చాలా తక్కువ తినాలి. మసాలా ఫుడ్ కూడా ఎక్కువ తినకూడదు. హై బీపీ ఉన్నవారు బీపీ కంట్రోల్ లో ఉంచుకోవాలంటే ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించాలి. బీపీని కంట్రోల్ చేసేందుకు ఉపయోగపడే కొన్ని ఆహారాలను తినడం ఎంతో మంచిది. పొటాషియం ఎక్కువగా ఉన్న ఆహారాలతో బీపీ కంట్రోల్ ఇక అటువంటి ఆహారాలలో పండ్లు కీలక భూమిక పోషిస్తాయి. అరటి పండ్లు కివి పండ్లు బ్లూబెర్రీ, బత్తాయిలు, కమలాలు, నారింజ పండ్లు, అవకాడో, బీట్రూట్, పాలకూర, వైట్ బీన్స్, వెల్లుల్లి, సాల్మన్ చేప, ఓట్స్ ఇలా అనేక ఆహారాలు మన హైబీపీని నియంత్రించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. పొటాషియం ఎక్కువగా ఉన్న పదార్థాలను తీసుకుంటే మన బీపీ కంట్రోల్ లోకి వస్తుంది.



# వేగంగా తింటున్నారా..? జరిగేది ఇదే..!



వేగంగా ఆహారం తినడం అనేది చాలామందిలో కనిపించే అలవాటు. అయితే ఈ అలవాటు శరీరంలో అనేక సమస్యలను కలిగిస్తుంది. వేగంగా తినడం వల్ల కలిగే కొన్ని ప్రధాన సమస్యలు.వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. ఇది మన శరీరాన్ని అనేక రకాలుగా ప్రభావితం చేస్తుంది. వేగంగా ఆహారం తినడం వల్ల కలిగే ప్రధాన నష్టాలు: వేగంగా తిన్నప్పుడు మనం ఎక్కువగా గాలిని మింగుతాము. ఇది అజీర్తి, గ్యాస్, అధిక ఆమ్లత్వం వంటి సమస్యలకు దారితీస్తుంది. వేగంగా తినడం వల్ల మనం ఎప్పుడు పూర్తిగా తిన్నామో గ్రహించలేము. దీని వల్ల మనం అవసరమైన దానికంటే ఎక్కువగా తింటాము, ఫలితంగా బరువు పెరుగుతాము. వేగంగా తినడం వల్ల మన గుండె రేటు పెరుగుతుంది. " అధిక రక్తపోటును తగ్గించే ఆహారాలు.. ట్రై చెయ్యండి!" ఇది గుండె జబ్బులకు దారితీసే అవకాశం ఉంది. వేగంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి. ఇది డయాబెటిస్‌కు దారితీసే ప్రమాదాన్ని పెంచుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం గొంతులో ఇరుక్కోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది.వేగంగా తిన్నప్పుడు ఆహారం సరిగ్గా నమిలకుండా ఉంటుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు సరిగ్గా లభించవు. వేగంగా తినడం వల్ల కలిగే ఇతర నష్టాలు: మానసిక ఒత్తిడి నిద్రలేమి చర్మ సమస్యలు జుట్టు రాలడం వేగంగా తినకుండా ఉండడానికి చిట్కాలు: ప్రతి నోటికొక ముద్ద మాత్రమే తీసుకోండి.ఆహారాన్ని బాగా నమిలి తినండి.ఆహారం తింటున్నప్పుడు చుట్టూ ఉన్న వారితో మాట్లాడకుండా ఉండండి. ఆహారం తినేటప్పుడు మీరు తినే ప్రతి ముద్దను ఆస్వాదించండి.ఆహారం తినే ముందు మరియు తరువాత నీరు తాగండి.చిన్న చిన్న భోజనాలు చేయండి. "ఊఎటవతీజీఎజీట: ఆ హోటళ్లు, రెస్టారెంట్లలో తింటే.. డైరెక్ట్ గా అక్కడికే..!" ముగింపు: వేగంగా తినడం వల్ల కలిగే నష్టాలు చాలా ఉన్నాయి. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలంటే నెమ్మదిగా మరియు ఆనందంగా ఆహారం తినడం అలవాటు చేసుకోవాలి. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.

# గుడ్డు మరియు చికెన్‌లో ఏది బెస్ట్.. పోషకాలు, ఆరోగ్య బెనిఫిట్స్ తెలుసుకోండి


పిల్లల నుంచి పెద్దల వరకు రోజువారీ ఆహారంలో కోడిగుడ్లు, చికెన్ ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఆరోగ్యం కోసం రోజుకో గుడ్డు తీసుకుంటూ, ఆదివారం వస్తే చికెన్ తప్పనిసరిగా ఉండేలా చూసుకునేవారు కోకొల్లలు. ఈ రెండూ కోడికి సంబంధించినవే కాగా ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. మరి వీటిలో ఏది తినడం మంచిదో తెలుసుకుందాం. చికెన్ మరియు గుడ్లలో విటమిన్లు మరియు మినరల్స్ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఈ రెండింటినీ తగినంత పరిమాణంలో తినడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణను ప్రోత్సహిస్తాయి. బరువు తగ్గడంతో పాటు వెయిట్ నిర్వహణలో సహాయపడతాయి. హృదయారోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. "రాగి సంగటిని నాటు కోడితో కలిపి తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి''



పోషకాహార నిపుణుల ప్రకారం ఈ రెండింటినీ పోల్చి చూస్తే.. 100 గ్రాముల చికెన్‌లో 30 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అదే ఉడికించిన గుడ్లలో అయితే 12.6 గ్రాములు మాత్రమే ఉంటుంది. చికెన్ మరియు గుడ్డు రెండూ కూడా పూర్తిస్థాయి ప్రొటీన్లు కలిగిన ఆహారపదార్థాలుగా ప్రసిద్ధి చెందాయి. అయినప్పటికీ గుడ్డుతో పోలిస్తే చికెన్ లో వీటి పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటిలో శరీరానికి అవసరమైన 9 అమైనో ఆమ్లాలు ఉంటాయి. ఇవి ప్రోటీన్ సంశ్లేషణలో సహాయపడతాయి. చికెన్ మరియు గుడ్లు రెండూ కూడా మొక్కల ప్రోటీన్‌ల కంటే మెరుగ్గా జీర్ణమవుతాయి. ప్రతిరోజూ తప్పనిసరిగా తినాల్సిన పోషకాలుగా వీటిని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఇవి కండరాలను నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, హార్మోన్లు మరియు న్యూరోట్రాన్స్‌మిటర్‌లను సృష్టించడంలో సహాయపడతాయి. గుడ్డు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉన్నప్పటికీ చికెన్ జీర్ణం అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. గుడ్లు 97 శాతం, చికెన్ 94 శాతం చొప్పున డైజెస్ట్ అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనర్థం చికెన్ కంటే గుడ్లు అమినో యాసిడ్‌లను ఎక్కువగా ఉపయోగించగలవు. చికెన్ తీసుకోవడం ద్వారా ః విటమిన్లు మరియు ఐరన్ వంటి పోషకాలు శరీరానికి సమృద్ధిగా అందుతాయి. ఇక గుడ్లు కేవలం ప్రోటీన్స్ మాత్రమే కాకుండా ః12 మరియు కోలిన్ వంటి ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలకు నిలయం. రెండూ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు గుడ్లు దురం పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# ఎలుకల బెడదను తగ్గించే మొక్కలు.. ఇవి ఇంట్లో పెంచుకుంటే?

ఎలుకలు మన నివాసాలలో , పంటలలో కీటకాలు, వ్యాధులను వ్యాప్తిచేస్తాయి. దీని వల్ల మన ఆరోగ్యాన్ని, ఆస్తికి హాని కలిగిస్తాయి. ఎలుకలను నివారించడానికి మార్కెట్లో సులభంగా దొరికే రసాయనాలను ఉపయోగించడం సాధారణమైనదే. కానీ అవి ఆరోగ్యానికీ, పర్యావరణానికీ హానికరం. అందుకే సహజ పద్ధతులు, ముఖ్యంగా కొన్ని వాసనలతో ఎలుకలను ఆకర్షించకుండా, తరిమి కొట్టే మొక్కలను ఉపయోగించడం ఉత్తమమైన పద్ధతి.1. పుదీనాపుదీనా వాసన ఎలుకలకు అసహ్యంగా ఉంటుంది. పుదీనాలో ఉండే వాసన ఎలుకలను తట్టుకోలేరు. ఈ మొక్కలను ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంచడం లేదా పుదీనా ఆకులను ఎక్కడ ఎలుకలు ఎక్కువగా కనిపిస్తాయో ఆ ప్రదేశంలో ఉంచడం ద్వారా ఎలుకలను తరిమి పెట్టవచ్చు. అలాగే, పుదీనా నూనెను కూడా నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా వాసనను కొనసాగించవచ్చు."పేరు గొప్ప ఊరు దిబ్బ..2. లావెండర్లావెండర్‌కున్న సువాసన ఎలుకలకు అస్సలు నచ్చదు. ఇంట్లో లావెండర్ మొక్కలను పెంచితే ఎలుకల సమస్య నుంచి బయటపడవచ్చు. రోజ్‌మేరీ వాసన ఎలుకలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. ఇంట్లో రోజ్‌మేరీని నాటితే ఎలుకలు ఉండవు. నిమ్మగడ్డి వాసన తాజాగా ఉంటుంది. ఈ వాసన అంటే ఎలుకలకు అస్సలు నచ్చదు. నిమ్మగడ్డి మొక్కలను ఇంట్లో ఉంచితే ఎలుకల బెడద తప్పుతుంది.3. కృష్ణతులసికృష్ణతులసి, మన సంస్కృతిలో పవిత్రమైన మొక్కగా ప్రాముఖ్యత పొందినది. ఇది శక్తివంతమైన వాసన కలిగినందువల్ల ఎలుకలకు నచ్చదు. ఇంటి ముందర లేదా తోటలో కృష్ణతులసి మొక్కలను పెంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. ఈ మొక్కల నుంచి వచ్చే సహజ వాసన ఎలుకలను తరిమే శక్తిని కలిగి ఉంటుంది.4. నీలగిరినీలగిరి మొక్క వాసన కూడా ఎలుకలకు ఇష్టపడే వాసనం కాదు. నీలగిరి నూనెను నీటిలో కలిపి ఎలుకలు ఉండే ప్రాంతంలో పిచికారీ చేయడం, లేదా నీలగిరి ఆకులను ఉంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు. దీనిలో ఉండే వాసన అనేక జంతువులను దూరంగా ఉంచుతుంది.




# అనుష్క ఒక్క పోస్ట్.. అటెన్షన్ వచ్చేసింది..!

ఘాటి సినిమా పూర్తి చేసిన అనుష్క ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనట్లేదన్న డిజప్పాయింట్ ఫ్యాన్స్ లో ఉంది. అనుష్క బయటకు రాకపోవడానికి ఒకటి కాదు చాలా రీజన్స్ ఉన్నాయని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ కోసం వస్తే అసలేమాత్రం సంబంధం లేని విషయాల గురించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు సినిమాల గ్యాప్ కి రీజన్, ఆమె లుక్స్ పై కామెంట్ ఇలా ప్రతి ఒక్కటి అనుష్క కు చాలా డిస్ కంఫర్ట్ ఫీలింగ్ తెప్పిస్తాయని తెలుస్తుంది. అందుకే అనుష్క సినిమా కోసం ఎంత కష్టమైన పడతా ఎన్ని రోజులైనా షూటింగ్ చేస్తా కానీ ప్రమోషన్స్ మాత్రం నా వల్ల కాదనేస్తుంది. ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని.. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని అందరు అనుకుంటున్న ఇలాంటి టైం లో అనుష్క తన సోషల్ మీడియా ద్వారా ఒక స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. ఏ.ఐ తో చేసిన ఒక వీడియో అనుష్క దాకా వెళ్లింది. ఘాటి వస్తుంది అందరు అలర్ట్ అవ్వండంటూ అనుష్క ఫ్యాన్స్ దాన్ని రూపొందించారు. ఐతే దాన్ని అనుష్క తనని మళ్లీ నవ్వేలా చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ఆ వీడియో పోస్ట్ చేసింది. సో ఘాటి కోసం అనుష్క అలా ఒక పోస్ట్ పెట్టింది. ఐతే అనుష్క ఘాటి ప్రమోషన్స్ లో భాగంగా రానాతో ఒక ఆడియో చాట్ చేసింది. రానాతో సినిమాకు సంబందించిన



విషయాలు పంచుకుంది. ఐతే వీడియో రూపంలో కాదు అది కేవలం ఆడియో ద్వారానే. ప్రస్తుతం అది కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అనుష్క ంఎ వీడియో అనుష్క ఘాటి కోసం చాలా రిస్క్ తీసుకుని మరీ నటించిందని క్రిష్ చెబుతున్నారు. ఈ సినిమాలో విక్రం ప్రభు కూడా నటించాడు. ఇంతకీ ఘాటి కోసం అనుష్క షేర్ చేసిన ంఎ వీడియో ఏంటో తెలుసా.. ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆ వీడియో చూసేయండి.

# నవ్వుల పండుగకు సిద్ధమైన 'మిత్ర మండలి'




టాలీవుడ్ ప్రేక్షకులు ఎప్పటికప్పుడు కొత్త జానర్స్ ను ఎంజాయ్ చేస్తూ ముందుకు వెళ్తారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూడగలిగే కామెడీ ఎంటర్టైనర్లు ఎప్పటికీ స్పెషల్ ఆకర్షణగానే ఉంటాయి. అచ్చం అలాంటి నవ్వుల పండుగను ఈసారి దీపావళి కానుకగా అందించేందుకు సిద్ధమవుతోంది 'మిత్ర మండలి' సినిమా. ఇప్పటికే టీజర్, పాటలు ఈ సినిమాపై బజ్ క్రియేట్ చేశాయి. ముఖ్యంగా రెండు చార్ట్‌బస్టర్ సాంగ్స్ యూత్ ని బాగా ఆకట్టుకున్నాయి. తాజాగా విడుదల తేదీని ప్రకటించిన వీడియో, పోస్టర్ కూడా సోషల్ మీడియాలో హవా చేస్తోంది. బాణసంచా వాతావరణంలో ఫ్రెండ్స్ గ్యాంగ్ ఎనర్జీని చూపిస్తూ వచ్చిన విజువల్స్, ప్రకటన వీడియో సినిమాపై అంచనాలు మరింత పెంచేశాయి. ఇక అసలు విషయానికి వస్తే అక్టోబర్ 16న దీపావళి పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు చిత్రబృందం క్లారిటీ ఇచ్చింది. దీపావళి అంటేనే పండుగ, ఆనందం, ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్. అలాంటి సమయంలో థియేటర్లలో నవ్వుల టపాసులు పేల్చేందుకు 'మిత్ర మండలి' సిద్ధమవుతుండటంతో ఫ్యామిలీ ఆడియన్స్ లో హైప్ రెట్టింపైంది. ఈ చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్.ఎం., విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. వీరు తెరపై కలిసినపుడు కామెడీ గ్యాంగ్ వాతావరణం తరహాలో ఉంటుందని ఇప్పటికే టీజర్ ద్వారా క్లారిటీ వచ్చేసింది. యూత్ ఎనర్జీ, కామెడీ, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలిసిన ఈ కథను డైరెక్టర్ విజయేందర్ ఎన్ కొత్తదనంతో ప్రెజెంట్ చేయబోతున్నారు. సాంకేతికంగా కూడా సినిమా స్ట్రాంగ్ టీమ్ తో తయారవుతోంది. ఆర్.ఆర్. ధృవన్ మ్యూజిక్, సిద్ధార్థ్ ఎస్.జె సినిమాటోగ్రఫీ, గాంధీ నడికుడికర్ ఆర్ట్ వర్క్, పీకే ఎడిటింగ్, శిల్పా టంగుటూరు కాస్ట్యూమ్స్ ఇలా అన్ని విభాగాల్లో పాజిటివ్ వైబ్ తో టీమ్ సిద్ధమైంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ చూసినప్పుడే టెక్నికల్ రిచ్‌నెస్ బాగా అర్థమవుతోంది. మొత్తం మీద, దీపావళి 2025ను మరింత మజాగా మార్చేందుకు 'మిత్ర మండలి' రెడీ అయింది. ఇక జనాలని ఈ సినిమా ఎంతవరకు ఎట్రాక్ట్ చేస్తుందో చూడాలి.

# కల్కి 2.. పని అవ్వాలంటే మాత్రం..?



రెబల్ స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో కల్కి 2898 ంఆ అంటూ ఒక అద్భుతమైన సినిమా చేశాడు టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్. వైజయంతి బ్యానర్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆ సినిమా వచ్చింది. ఐతే కల్కి పార్ట్ 2 కూడా ఉంటుందని ట్విస్ట్ ఇచ్చారు. ఐతే సినిమా రిలీజై ఏడాది అయిపోయిన సరే పార్ట్ కి సంబందించిన అప్డేట్ రావట్లేదు. కల్కి 2 ఇదిగో అప్పుడు మొదలవుతుంది.. ఇప్పుడు మొదలవుతుంది అని చెబుతున్నారు తప్ప సెట్స్ మీదకు మాత్రం వెళ్లట్లేదు. మరోపక్క ప్రభాస్ వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉంటున్నాడు. స్టార్ కాస్ట్ డేట్స్ అడ్జస్ట్ చేయాలి.. ప్రభాస్ డేట్స్ తీసుకోవాలి... అతనితో పాటు మిగతా . వాళ్లందరినీ కలిపి కల్కి 2 చేయాలి. ఇది నాగ్ అశ్విన్ ముందున్న బిగ్ టాస్క్. కల్కి 1 సూపర్ హిట్ అయ్యింది కాబట్టి పార్ట్ 2 మీద భారీ అంచనాలు ఉన్నాయి. సో స్పీడ్ స్పీడ్ గా లాగిచ్చేస్తే పని అవ్వదు. ఐతే కల్కి 2 షూటింగ్ ఎప్పుడని నాగ్ అశ్విన్ ని అడిగితే అందరు యాక్టర్స్ బిజీగా ఉన్నారు. వాళ్లందరు వచ్చినప్పుడు మొదలు పెడతాం అంటున్నాడు. అసలైతే ఈ ఇయర్ ఎండింగ్ లో కల్కి 2 స్టార్ట్ చేసే ఆలోచన ఉందని అన్నాడు నాగ్ అశ్విన్. కానీ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసమే 2, 3 ఏళ్లు టైం పడుతుందని షాక్ ఇచ్చాడు. సో కల్కి 2 కోసం ఎలా లేదన్నా మరో 3 ఏళ్లు తప్పకుండా వెయిట్ చేయాల్సిందే అని నాగ్ అశ్విన్ చూచాయగా చెప్పాడు. 2026, 2027, 2028 కూడా ప్రభాస్ నాలుగు సినిమాలకే.. కల్కి 2 వచ్చే లోగా ప్రభాస్ నాలుగు సినిమాలు చేసేలా ఉన్నాడు. ప్రస్తుతం ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ కు రెడీ అవుతుంది. అది ఎలాగు 2026 జనవరి రిలీజ్ పక్కా అవుతుంది. ఇక నెక్స్ట్ ఇయర్ సెకండ్ హాఫ్ లో ఫౌజీ కూడా వదిలే ఛాన్స్ ఉంది. ఇక సందీప్ తో ప్రభాస్ చేస్తున్న స్పిరిట్ సినిమాను 6 నెలల్లో షూటింగ్ పూర్తి చేసి 2027 రిలీజ్ పక్కా అనే టాక్ వినిపిస్తుంది. వీటితో పాటు ఎన్టీఆర్ తో చేస్తున్న సినిమా పూర్తయ్యాక ప్రభాస్ తో సలార్ 2 చేసేలా ప్రశాంత్ నీల్ ప్లానింగ్ ఉందని తెలుస్తుంది. సో 2026, 2027, 2028 కూడా ప్రభాస్ ఈ నాలుగు సినిమాలకే కేటాయిస్తున్నాడు. సో కల్కి ఈలోగా సెట్స్ మీదకు వెళ్తే 2029 రిలీజ్ ఉంటుంది. నాగ్ అశ్విన్ 2, 3 ఏళ్లని చెప్పాడు కానీ అది కచ్చితంగా మరో 4 ఏళ్లు టైం పట్టినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. మరి నాగ్ అశ్విన్ కల్కి 2 విషయంలో ఏం జరుగుతుంది అన్నది చూడాలి.



# ప్రభాస్ లో రెండు సైడ్స్ ఉన్నాయి



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బాహుబలి ముందు వరకు కేవలం తెలుగు చిత్ర పరిశ్రమకే పరిమితమైన అతని క్రేజ్ బాహుబలి సినిమాల తర్వాత ప్రపంచం మొత్తానికి వ్యాపించింది. తన క్రేజ్ కు తగ్గట్టే సినిమా సినిమాకీ మరింత కష్టపడుతూ ఆ క్రేజ్ తో పాటూ తన మార్కెట్ ను కూడా పెంచుకుంటూ వస్తున్నారు ప్రభాస్. ఏడాదికి ఒక సినిమా రిలీజయ్యేలా ప్లాన్ బాహుబలి తర్వాత ప్రభాస్ వివిధ జానర్లలో నటిస్తూ, బిజీగా ఉన్నారు. సాహో, ఆదిపురుష్, సలార్, కల్కి ఇలా ప్రభాస్ చేసిన ప్రతీ సినిమా అతని మార్కెట్ ను పెంచిందే. మిగిలిన స్టార్లంతా ఒక్కో సినిమాకు రెండు మూడేళ్లు టైమ్ తీసుకుంటుంటే ప్రభాస్ మాత్రం ఏడాదికి ఒక సినిమాను రిలీజ్ చేసేలా ప్లాన్ చేసుకుని దాని కోసం ఎంతో కష్టపడుతున్నారు. కల్కితో భారీ హిట్ అందుకున్న ప్రభాస్ ప్రభాస్ నుంచి ఆఖరిగా వచ్చిన సినిమా కల్కి 2898ఏడి. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లు సాధించగా, త్వరలోనే ఆ సినిమాకు సీక్వెల్ గా కల్కి2 కూడా చేయబోతున్నారు. ఇదిలా ఉంటే రీసెంట్ గా డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొనగా అందులో అతనికి హీరో ప్రభాస్ కు సంబంధించిన ప్రశ్న ఎదురైంది. ప్రభాస్ ఇప్పటివరకు ఏదీ రిపీట్ చేయలేదు ప్రభాస్ లో రెండు సైడ్స్ ఉంటాయని, అందులో ఒక సైడ్ చాలా ఫ్రెండ్లీగా, క్యాజువల్ గా, లైట్ హార్టెడ్ గా ఉంటారని, కానీ ఎప్పుడైతే స్క్రీన్ ముందుకు వస్తారో అప్పుడాయన అమేజింగ్ గా అనిపిస్తారని రియల్ లైఫ్ లో ప్రభాస్ ఎలాంటి హడావిడి లేకుండా చాలా సింపుల్ గా ఉంటారని, ఇక రెండో సైడ్ గురించి చెప్పాలంటే ప్రభాస్ కు సినిమా అంటే చాలా ఇష్టమని, ఎలాంటి సినిమానైనా ఆయన ఎంజాయ్ చేస్తూ చేస్తారని, సినిమాల విషయంలో ప్రభాస్ చాలా స్మార్ట్ అని, ఆయన ఫిల్మోగ్రఫీ చూస్తే ఇప్పటివరకు ఏదీ రిపీట్ గా అనిపించదని, ప్రతీ సినిమా డిఫరెంట్ గా ఉంటుందని, ఇప్పటికే ప్రభాస్ చాలా లార్జర్ దేన్ లైఫ్ క్యారెక్టర్లు చేశారని, ఇప్పటికీ ఆయన ఎక్స్‌పెరిమెంట్స్ చేస్తూనే ఉన్నారని, చాలా చిన్న ఏజ్ లోనే చక్రం లాంటి సినిమా చేసిన హీరో ప్రభాస్ అని చెప్పారు నాగ్ అశ్విన్. అయితే ఇందులో ప్రభాస్ గురించి నాగి చెప్పిన ప్రతీ మాటా నూటికి నూరు పాళ్లు నిజమే అవడంతో ఈ వీడియో చూసి ఫ్యాన్స్ దాన్ని నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు.


# ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల అనుభవం

**చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు**

**హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి**

**ఉమ్మడి ఎపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం**

**అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు**



అమరావతి,సెప్టెంబర్1: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఎపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకోవాల్సిందే. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు ÷రిదటిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.. తెలుగు రాష్ట్రాల ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ-, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిందని పేర్కొన్నారు లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ- నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ- రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు- ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు- అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..

## ఓఎమ్మార్ షీట్‌లో తప్పులుచేయొద్దు

**ఏ చిన్న తప్పు చేసినా చదువు వృథా**

**అభ్యర్థులకు ఎపిపిఎస్సీ సెక్రటరీ సూచన**

విజయవాడ,సెప్టెంబర్1: అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా వారి శ్రమ వృధా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడీ సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఓఎమ్ఆర్ షీట్ ఇన్ వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా ట్యాంపరింగ్ అయినట్లు- ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఓఎమ్ఆర్ షీట్లను పరిగణన లోనికి తీసుకోవడం జరగదన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు- లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు- చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్ష ల్లో నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాబట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వృత్తాల్లో నింపాలన్నారు. గ్రూప్-1, గ్రూపు-2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్వాలిఫికేషన్ కు సంబంధించి వివాదం పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ- ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 1600 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి మరో 16 నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. పారదర్శకంగా వాల్యుయేషన్ పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. కోర్టుల్లో కేసుల ఉండటం వల్ల పరీక్షా ఫలితాలు ప్రకటించటం ఆలస్యం అవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏపీపీఎస్సీ పై తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, అది కరెక్ట్ కాదన్నారు. మహిళా రిజర్వేషన్ (హారిజాంటల్) కు సంబంధించి వివాదం వల్ల కొన్ని పోస్టుల ఫలితాలు సిద్ధంగా ఉన్నా ప్రకటించలేకపోతున్నామని కార్యదర్శి రాజబాబు తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ అడిషనల్ సెక్రటరీ ఐఎన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ లు కేవీ ప్రసాద్, జీకే ప్రసూన లు పాల్గొన్నారు

# ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలి

**నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరిక**



విజయవాడ,సెప్టెంబర్1: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని, సమస్య పరిష్కారంలో ఉదాసీనతను ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై సస్పెన్షన్ వేటు- తప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ప్రజల సమస్యల పరిష్కార పక్రియను నిరంతరం పర్యవేక్షిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల జీవితాలతో ముడిపడిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. ఎండార్స్‌మెంట్ ఇచ్చేసి చేతులు దులుపుకుంటే సహించేది లేదని... తప్పనిసరిగా సమస్యకు సరైన విధంగా పరిష్కారం చూపాల్సిందేనని స్పష్టం చేశారు. మీ నిర్లక్ష్యం, ఉదాసీనత ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అర్జీలను సరైన విధంగా పరిష్కరించలేనంత సమయం లేదా? రోజులో ఒక్క గంట అర్జీల పరిష్కారంపై పెడితే అద్భుతమైన ఫలితాలు వచ్చి, ప్రభుత్వం ఆశించినట్లు- ప్రజల్లో సుపరిపాలనపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే పలుమార్లు సూచనలు చేశానని.. ఇకపై ఉపేక్షించనని, మీ తీరు మారకుంటే నా తీరు మార్చుకుంటానని జిల్లా కలెక్టర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ లో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నూతన ఒరవడిని అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌కు అర్జీదారుడు వారి సమస్యను నేరుగా వేదిక వద్ద ఉన్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వోలను కలిసి అర్జీలను సమర్పించి వారి సమస్యలను విన్నవించుకునేవారు. ఆర్జీదారుని సమస్యను విని పరిష్కారం కోసం సంబంధిత జిల్లా అధికారులను పిలిచి ఆర్జీలను అప్పగించేవారు. ఇప్పటి నుంచి నిర్వహించే పీజీఆర్ఎస్ ఇందుకు భిన్నంగా కొనసాగింది. అర్జీదారుడు వారి ఆర్జీలను నమోదు చేసుకొని ముందుగా సమస్యకు సంబంధించిన జిల్లా అధికారిని కలిసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. అర్జీదారుని సమస్యపై సంబంధిత జిల్లా అధికారి అర్జీదారుడుకు ఎదురైన సమస్యకు గల మూల కారణం తెలుసుకుని సమస్య పరిష్కారం కొరకు ఇంతకు ముందు గ్రామ, మండల, డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినదీ లేనిదీ తెలుసుకోవడంతో పాటు- సమస్య పరిష్కరించేందుకు కిందిస్థాయి అధికారులు చూపిన అలసత్వం లేదా ఇబ్బందులకు గురి చేయడం వంటి విషయాలను పరిశీలించి సమస్య పరిష్కారం ఏ స్థాయిలో చేయవలసి ఉన్నదో క్షుణ్ణంగా పరిశీలించి ఇందుకు సంబంధించి సమగ్ర వివరాలను అర్జీలో నమోదు చేసి చర్యల నిమిత్తం అర్జీదారుడు జిల్లా కలెక్టర్‌ను కలిసే విధంగా పీజీఆర్ఎస్‌లో మార్పులు తీసుకువచ్చారు. ఈ మార్పు వల్ల కింది స్థాయి నుండే సమస్య పరిష్కారంలో ఉన్న ఇబ్బందులు తెలుసుకోవడంతో పాటు- సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం అర్జీదారులలో కల్పించేందుకు వీలవుతోంది. కార్యక్రమంలో మొత్తం 92 అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్జీకి సంబంధించిన సమస్యను పరిష్కరించేందుకు అర్జీదారుడు చెప్పే విషయాన్ని ఓపిగ్గా వినాలని సమస్య పరిష్కారంలో కింది స్థాయిలో జరుగుతున్న జాప్యాన్ని, అలసత్వం, ఆర్జీదారుడు పడుతున్న ఇబ్బందులు వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంతవరకు జిల్లా అధికారుల స్థాయిలోనే పరిష్కారం చూపాలన్నారు. ఈ విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే ఆర్జీలో నమోదు చేసి తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. పిజిఆర్ఎస్ పై ప్రజల పెట్టుకున్న నమ్మకానికి మరింత బలం చేకూర్చేలా అధికారుల పనితీరు ఉండాలన్నారు. ఇకపై ఆర్జీల పరిష్కారంలో ఎటు-వంటి జాప్యం జరిగిన అందుకు సంబంధిత జిల్లా అధికారిదే భాధ్యత వహించాల్సి ఉంటు-ందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ- కలెక్టర్ కె.పోసిబాబు, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్లెయిమ్స్ దాఖలుకు గడువు పొడిగించేది లేదన్న సుప్రీం

న్యూఢిల్లీ: బిహార్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ కింద క్లెయిమ్స్, అభ్యంతరాల సమర్పణకు ఈసీఐ విధించిన సెప్టెంబర్ 1వ తేదీ గడువును పొడిగించేందుకు సుప్రీంకోర్టు సోమవారంనాడు నిరాకరించింది. ఈ ప్రక్రియకు రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని ఆదేశించింది. సెప్టెంబర్ 1వ తేదీ తరువాత కూడా అభ్యంతరాలు ఏవైనా ఉంటే సమర్పించవచ్చుని, అర్హమైన దరఖాస్తులు ఉంటే ఎన్నికల జాబితా ఫైనలేజ్ చేసేంతవరకూ పరిశీలించగలమని విచారణ సందర్భంగా కోర్టుకు ఈసీఐ తెలిపింది. అలాంటి క్లెయిమ్స్‌ను నామినేషన్ల దాఖలుకు చివరి రోజు వరకూ పరిశీలించగలమని, అర్హమైన వారి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చగలమని పేర్కొంది. అయితే కమిషన్ సబ్మిషన్‌పై కోర్టు స్పందిస్తూ, గడువు పొడిగించడం వల్ల ఇది 'ముగింపులేని ప్రక్రియ'గా మారే అవకాశం ఉందని, నిబంధనల ప్రకారం నిర్దేశించిన మొత్తం షెడ్యూల్ పట్టాలు తప్పే ప్రమాదం ఉందని పేర్కొంది. కాగా, డాక్యుమెంట్లు అసంపూర్తిగా ఉన్న వారికి ఏడు రోజుల్లోగా నోటీసులు పంపుతామని కోర్టుకు ఈసీ తెలిపింది. ఇంతవరకూ ముసాయిదా ఎన్నికల జాబితాలోని 99.5 శాతం ఓటర్లు ఎలిజిబిలిటీ డాక్యుమెంట్లు సమర్పించినట్టు వివరించింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగాంగా క్లెయిమ్స్, అభ్యంతరాలను తెలియజేసేందుకు గడువును పొడిగించాలని ఆర్జేడీ, ఏఐఎంఐఎం దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు తాజాగా విచారణ జరిపింది.

## పింఛన్ల తొలగింపు ఆరోపణల నమ్మొద్దుఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో మాండ్ర,ఎమ్మెల్యే

నందికొట్కూరు సెప్టెంబర్ 01:-సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి నగదు రూపంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య,మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడటానికే అర్హత లేని పార్టీ విమర్శలు చేయడం దారుణంగా అభివర్ణించారు. చెప్పింది చేస్తున్నామని అన్నారు. దివ్యాంగుల పింఛన్లు తొలగిస్తున్నారని ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున తీవ్ర ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో కూటమి ప్రభుత్వంపై ఆరోపణ చేయడం సమంజసం కాదన్నారు. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో పెన్షన్లు తెచ్చింది, పెంచింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు దామోదర్ రెడ్డి,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు

**ఎమ్మెల్యేకూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం**

**:మండ్రానందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

నందికొట్కూరు సెప్టెంబర్ 01:-కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం రైతులను ఎల్లప్పుడూ వెన్న అంటూ ఉంటుంది,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని రంగాల హామీలు నెరవేరుస్తూ రాష్ట్రాన్ని సంక్షేమని పరుగులు పెడుతున్నారని మాండ్ర,ఎమ్మెల్యే పేర్కొన్నారు. సోమవారం నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మద్దూరు హరి సర్వోత్తమ్ రెడ్డి కార్యవర్గ సభ్యులు,నాగశేషులు నాయుడు,శ్రీనివాసులు, ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారనికి ముఖ్య అతిధులుగా నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య,నందికొట్కూరు టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట్ రెడ్డి,నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మండ్రా శివానందరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే గిత్త మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు ఇప్పటికే అన్ని రంగాలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమ పథకాలు అభివృద్ధి పథంలోకి దూసుకువెళు తుంది ఇటువంటి తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందువల్ల వాటిని కూడా అధిగమించేందుకు గ్రామ స్థాయి నుండి కార్యకర్తలు నాయకులు సమయతమై పార్టీకి బలం చేకూర్చాలని వారు కోరారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా అప్పుల మయంగా ఉండేదని దీని అంతటిని అధిగమించే మన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకెళుతుందన్నారు రాష్ట్రంలో మహిళలు అందరికీ ఉచిత బస్సు ఇంకా ఎన్నో పథకాలు అలాగే లక్ష్మాపురం గురుకుల పాఠశాల మిడుతూర్ మండలం లిఫ్టి ఇరిగేషన్,ఇచ్చినది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో మన నందికొట్కూరు హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా తీర్చు తీర్చు దిద్దుతాం గ్రామస్థాయి నుండి కార్యకర్తలు నాయకులు పార్టీ పట్ల విధేయత చూపుతు బలం చేకూర్చేఉంది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటలన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి.టీడీపీ సీనియర్ నాయకులు మాండ్రా సురేంద్రనాథ్ రెడ్డి,టీడీపీ నాయకులు,కార్యకర్తలు, బ్రాహ్మణకొట్కూరు ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 195 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి**

**జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్**

**విభిన్న ప్రతిభా వంతురాలికి ట్రై సైకిల్ అందించిన జిల్లా జాయింట్ కలెక్టర్**



తిరుపతి(విజయసారథి):ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్య వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విభిన్న ప్రతిభావంతురాలైన ఎస్.పి షాజహాన్, కురవ కాలువ, పాపనాయుడు పేటకి చెందిన వారు కుటుంబ సభ్యులతో కలిసి గ్రీ వెన్స్ నందు ట్రై సైకిల్ ని అందించాలని జాయింట్ కలెక్టర్ గారికి అర్జీని సమర్పించుకోగా తక్షణమే స్పందించి అప్పటికప్పుడే విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా సుమారు 12 వేల రూపాయలు విలువగల ట్రై సైకిల్ ను విభిన్న ప్రతిభావంతురాలైన ఎస్.పి షాజహాన్ కు కుటుంబ సభ్యులు సమక్ష్యంలో అందజేశారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్సీ తో పాటు డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివశంకర్ నాయక్, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -108, పంచాయతీ రాజ్ -14, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -06, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -11, పోలీసు శాఖ -8, స్కూల్ ఎడ్యుకేషన్ -2,రూరల్ పావర్టి -11, విద్యుత్ శాఖ-4, ఎండోమెంట్-2, పౌర సరఫరాల శాఖ -7,ఎన్ టి ఆర్ వైద్య సేవా ట్రస్ట్ -1, ఫ్యామిలీ వెల్ఫేర్ -3, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 3, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ -1, హౌసింగ్ -1, రోడ్స్ అండ్ బిల్డింగ్స్-2, సమగ్ర శిక్ష అభియాన్ -2, ఎక్సైజ్ శాఖ -1, మైనార్టీ వెల్ఫేర్ -1, బి.సి. కార్పొరేషన్ -1, కో అపరేటివ్ ఉ కో ఆపరేటివ్ సొసైటీ -1, మత్స్య శాఖ -1, ఏపి షెడ్యూల్ ట్రైబ్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ -2, ఏ పి ఎస్ ఆర్ టి సి -1, ఏ పి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ -1 వెరసి మొత్తం 195 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# జాతీయ రాజకీయాల్లోకి జనసేన

విజయవాడ సెప్టెంబర్ 1ఈమధ్య కాలం లో పవన్ కళ్యాణ్ ఎక్కువగా నేషనల్ సమస్యలపై మాట్లాడడం మనం గమనిస్తూనే ఉన్నాం. మన రాష్ట్రంలో ఇప్పుడు సనాతన ధర్మం అంశం గురించి ఇంతమంది సీరియస్ గా చర్చించుకుంటున్నారంటే అందుకు కారణం పవన్ కళ్యాణే. ఈ అంశం ఆయనకు బోలెడంత పాజిటివిటీ తో పాటు, భారీ నెగిటివిటీ ని కూడా తెచ్చిపెట్టింది. అవసరమా మనకి ఇలాంటి సున్నితమైన అంశాల గురించి మాట్లాడుకోవడం అంటూ పవన్ కళ్యాణ్ అభిమానులకు కూడా ఎన్నోసార్లు అనిపించిన సందర్భాలు ఉన్నాయి. ఇది కాసేపు పక్కన పెడితే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం లో ఆయన బీజేపీ పార్టీ కి ఏ రేంజ్ లో ప్రచారం చేసాడో మనమంతా చూసాము. వచ్చే ఏడాది తమిళనాడు లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆయన బీజేపీ తరుపున ప్రచారం చేయబోతున్నాడు. ఇవన్నీ చూస్తుంటే పవన్ కళ్యాణ్ జాతీయ రాజకీయాలపై ఈమధ్య ఆసక్తి కలిగినట్టు ఉంది, త్వరలోనే కేంద్ర క్యాబినెట్ లోకి ఆయన అడుగుపెట్టే ఆలోచనలో ఉన్నాడా అనే సందేహాలు వ్యక్తం చేస్తూ గతం లో కొంతమంది విశ్లేషకులు కామెంట్స్ చేశారు.జనసేన పార్టీ ఇంకా తెలుగు రాష్ట్రాల్లోనే పూర్తిగా విస్తరించలేదు. టీడీపీ, వైసీపీ పార్టీలకు ఉన్నట్టుగా క్షేత్రస్థాయిలో జనసేన కి బలమైన నిర్మాణం ఇంకా జరగలేదు, ఇక్కడే పార్టీ పరిస్థితి ఇలా ఉంటే, ఇక నేషనల్ పాలిటిక్స్ వైపు ఆలోచించడం ఏంటి?, ఇవన్నీ కేవలం పుకార్లు మాత్రమే, ఔిఆం లో ఉన్నాడు కాబట్టి ఃఏఖ కి ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసి ఉంటాడు. అంతకు మించి ఏమి లేదంటూ సోషల్ మీడియా లో పవన్ కళ్యాణ్ అభిమానులు అభిప్రాయపడ్డారు. అయితే నిన్న పవన్ కళ్యాణ్ వైజాగ్ లో తన పార్టీ కార్యకర్తలను ఉద్దేశిస్తూ దిశా నిర్దేశం చేసాడు. మూడు రోజుల పాటు పాటు సాగిన ఈ సమావేశాలు నిన్నటి భారీ బహిరంగ సభతో ముగిసింది. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ని ఎలా బలోపేతం చెయ్యాలి అనే దానిపై ఆయన తన కార్యకర్తలకు కీలకంగా సందేశం అందించాడు. సభ్యత్వం ఉన్న కొంతమంది కీలకమైన కార్యకర్తలకు నేరుగా జనసేన పార్టీ పెద్దనాయకులతో అందుబాటులోకి ఉండే వ్యవస్థ ని తీసుకొని రాబోతున్నట్టుగా ఆయన చెప్పుకొచ్చాడు.ఇక ఆ తర్వాత భవిష్యత్తులో జనసేన పార్టీ ఎలా ఎదగబోతుందో చెప్తూ, చాలా మంది ఇతర రాష్ట్రాలకు సంబందించిన వాళ్ళు నన్ను కలిసి పార్టీలో చేరుతామని, సభ్యత్వం తీసుకుంటామని చెప్పారని, కానీ కేవలం పార్టీ లో చేరడం మాత్రమే కాదు, సమస్యలపై బలంగా జనం లో నిలబడి పోరాడే శక్తి ఇతర రాష్ట్రాల్లో నన్ను అభిమానించే అభిమానుల్లో వచ్చిన రోజు కచ్చితంగా జనసేన పార్టీ గుర్తిస్తుందని, జాతీయ రాజకీయాల వైపు అప్పుడు మాత్రమే ఆలోచిస్తుందని ఆయన చెప్పుకొచ్చాడు. పవన్ కళ్యాణ్ మాట్లాడిన ఈ మాటలను చూస్తుంటే, నేషనల్ లెవెల్ లో జనసేన పార్టీ ని తీసుకెళ్లాలి అనే ఆలోచన ఆయన లో కూడా ఉన్నట్లు తెలుస్తుంది. కానీ అందుకు చాలా సమయం ఉంది. బహుశా మరో దశాబ్దం సమయం పట్టొచ్చు అంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ మాట్లాడుకుంటున్నారు.

# భావనపాడు ఫిషింగ్ హార్బర్ కల సాకరానికి కృషి చేస్తాం

**మత్స్యకారుల అభివృద్ధికి కృషిచేస్తాం**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం**

**రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

.భావనపాడు/ శ్రీకాకుళం(విజయసారథి):భావనపాడు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి చిత్తశుద్ధి, అంకితభావంతో కృషిచేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలం మత్స్యకార గ్రామమైన భావనపాడులో పేదల సేవలో భాగంగా మత్స్యకార, దివ్యాంగులు, సామాజిక పింఛన్లు, క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి మంత్రి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మత్స్యకారుల ఉపాధి, జీవనోపాధి పెంపొందించేందుకు చిరకాల స్వప్నమైన భావనపాడు షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు ఇచ్చిన హామీ మేరకు రెండు నెలల ముందు నుంచి పెంచిన పింఛన్ ను అందజేసినట్లు గుర్తు చేశారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారుల జీవన భృతి కి 20వేల రూపాయలను మత్స్యకారులకు అందజేసినట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క దివ్యాంగులకు పింఛన్ ను రద్దు చేయలేదని స్పష్టం చేశారు. జిల్లాలో నకిలీ అంగవైకల్య పత్రాలతో పింఛన్లు పొందుతున్నట్లు గుర్తించి 90 మంది వరకు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అర్హత ఉన్నట్లు అప్పిల్ చేసుకుని నిరూపిస్తే తక్షణమే దివ్యాంగుల పింఛన్లను మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకు పింఛన్లు మంజూరు చేసి పింఛన్ల వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని ధ్వజమెత్తారు. 2019 తర్వాత చాలామంది అర్హత ఉన్న పింఛన్లను తొలగించారని ఆర్థిక పరిస్థితులను బట్టి తిరిగి పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా మూడు లక్షల పింఛన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉండడం అందరం చేసుకున్న అదృష్టమన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, అందులో భాగంగా మత్స్యకారులకు రూ .35 లక్షల విలువైన ఇంజన్లను పంపిణీ చేసి ఆదుకున్నామన్నారు.అలాగే బోట్లు, వలలు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు ఆయిల్ రాయితీని నిలిపివేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు ఆయిల్ రాయితీ బిల్లులను చెల్లింపు చేసినట్లు వివరించారు. భావనపాడులో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.ఖరీఫ్ సీజన్ లో రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేసామని, ఇంకా అవసరం మేరకు యూరియాను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. యూరియా బఫర్ నిల్వలను పంపిణీ చేయమని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించామని అన్నారు. కేంద్రం నుండి గన్నవరం పోర్టుకు యూరియా స్టాక్ వచ్చిందని, త్వరలో జిల్లాకు అందుబాటులో ఉండనున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్లు రైతులకు ప్రలోభాలు పెట్టి అధిక ధరలకు విక్రయించకుండా విజిలెన్స్ దాడులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతుల ఆందోళన చెందకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పది వేల బస్సులు సామర్థ్యం కాగా తొమ్మిది వేల బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు పునరుద్ఘటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నట్లు మంత్రి వ్యక్తం చేశారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను గాడిన పెట్టి 16,700 ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ కొనసాగుతుందని వచ్చే నెల 15వ ఉద్యోగ నియామక పత్రాలు అందించనున్నట్లు తెలిపారు. కోటి రూపాయల వ్యయంతో హిరమండలం రిజర్వాయర్ నీటిని సుంకర జగన్నాధపురం నుంచి గ్రామానికి రప్పించి ఇంటింటికి తాగు నీటిని అందించనున్నట్లు తెలిపారు.సముద్ర తీర ప్రాంతాలైన వాడపేట, మధ్య పేట, కొత్తపేటను కలుపుతూ పర్యాటకంగా అభివృద్ధికి రహదారుల నిర్మాణాలను చేపట్టనున్నామని మంత్రి తెలిపారు.గ్రామంలో రూ.2.31 కోట్ల అభివృద్ధి పనులుభావనపాడు గ్రామంలో రూ.2.31 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. రూ.1.21 కోట్లతో బీచ్ వరకు పర్యాటక రోడ్లను మంత్రి ప్రారంభించారు. రూ.1.10 కోట్ల గ్రామ అంతర్గత రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.40 లక్షలలో నిర్మించిన చేపలు ఎండబెట్టుకునే



పది ప్లాట్ ఫారాలను ప్రారంభించారు.దశలవారీగా మురుగు కాలువల నిర్మాణాలు జరుపనున్నట్లు మంత్రి తెలిపారు.క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీగ్రామంలో క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సాంకేత పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు. నెల రోజులు పాటు రేషన్ షాపును అందుబాటులో ఉంచుతామన్నారు. బియ్యం అవసరం లేనివారికి ప్రత్యామ్నాయంగా కావలసిన నిత్యవసర వస్తువులను తీసుకునే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరు కట్ల విశ్వప్రసాద్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్ , జిల్లా ట్రైనీ సహాయ కలెక్టర్ దొనక పృథ్వీ రాజ్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్డిఏ పిడి ఎన్ .కిరణ్ కుమార్, జిల్లా మత్స్య శాఖ ఉపసంచాలకులు సత్యనారాయణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి పి.నారాయణ రావు , ఆర్డిఓ ఎం. కృష్ణమూర్తి, ఎలక్ట్రికల్ ఏడి సిహెచ్ కృష్ణమూర్తి, వ్యవసాయ అధికారి అప్పారావు, ఆర్డబ్ల్యూఎస్ జే ఈ రామకృష్ణ, మెరైన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, తహసీల్దార్ హేమ సుందర్రావు, టెక్కలి జనసేన పార్టీ సమన్వయకర్త కణితి కిరణ్ కుమార్, లింగుడూ కుమార్, తెదేపా నాయకులు బై తులసి దాస్, గోరకల ఆదినారాయణ, అడ్ల రాజేష్,దానేశ్ , పీ ఏ సీ ఎస్ చైర్మన్ కుచెట్టి కాంతారావు, మాజీ పీ ఏ సి ఎస్ అధ్యక్షుడు అట్టడా రామ్ ప్రసాద్, జీరు భీమారావు తదితరులు, పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని శోభాయాత్రలో భక్తజనం కోలహలం

**నియోజకవర్గంలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం వేడుకలు**

**.వినాయక ఘాటు వద్ద నిమజ్జనం ఘాట్ ప్రత్యేక కృషి చేస్తాం :**

**ఎమ్మెల్యేపట్టణ మరియు రూరల్ సిఐ ల బందోబస్తుతో నిమజ్జన కార్యక్రమం విజయవంతం**

నందికొట్కూరు సెప్టెంబర్ 01:-గణనాథుడి మహా నిమజ్జనోత్సవం శోభాయాత్ర కనులపండువగా సాగింది. నందికొట్కూరు పట్టణంలోని గణపతులను గంగమ్మ ఒడికి చేర్చుతున్నారు.విఘ్నేశ్వరుని మహా శోభాయాత్రలో భక్తజనం కోలాహలం మిన్నంటుతోంది.బారులు తీరిన పార్వతీతనయు ప్రతిమలను చూసి నందికొట్కూరు పట్టణవాసులు మంత్రమగ్ధులయ్యారు. అడుగడుగునా..ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. సాంస్కృతిక నృత్యాలు, డప్పుచప్పుళ్ల మధ్య విఘ్ననాయకులికి ఘనంగా వీడ్కోలు పలికి గంగమ్మ ఒడిలో అయితే సాగనంపారు. నందికొట్కూరు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం పోలీస్ బందోబస్తు పరిరక్షణలో గణేష్ నిమజ్జన కార్యక్రమం విజయవంతం అయింది. ఆదివారం ఐదో రోజు నిమజ్జన కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరులో కోట వీధి లో భాను ప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, అమర్నాథ్,రాజశేఖర్,పేపర్ వినాయకుడు,ఇందులో చంద్రశేఖర్ రెడ్డి లడ్డు వేలం పాటలో 66,300.పలికినది. అదేవిధంగా సప్తగిరి షరాఫ్ బజార్లో బంగారు షాప్ ఆవరణలో బొజ్జ గణపయ్యను భక్తులు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాముల ఆచారి,వెంకటేశ్వర ఆచార్య, సురేంద్రబాబు,కిషోర్ గౌడ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. మరియు సుబ్బారావు పేట శ్రీ యూత్ విగ్నేష్ ఆధ్వర్యంలో కే. వెంకటరమణ,విజయ రామకృష్ణ,లక్ష్మణ్,డల్లి,రాము చాముండి,వక్రతుండా యూత్ ఆధ్వర్యంలో ఏ బి సి డి జి కే ఎల్ ఎం ఎస్ ఆర్ దేవర ప్రసాద్,రాఘవేంద్ర కుమార్, మంజునాథ్ చైతన్య, లక్ష్మీనారాయణ,లడ్డు వేలం పాటలో అరవింద్ రెడ్డి 30,000/- వేల రూపాయలు పలికింది.నందికొట్కూరు పట్టణంలోని నాగమయ్య కట్ట, గణేష్ లడ్డు వేలంపాటలో చాకలి తిరుపాల్ 10,2000/- రూపాయలకు దక్కించుకున్నారు.ఇందులో విస్టార్ యూత్ విద్యాసాగర్ పి సతీష్ రెడ్డి,పి.కిరణ్ కుమార్ రెడ్డి,డి రవి వర్మ, లక్ష్మీనారాయణ వెంకటేష్ సాయి వసంత్,తదితరులు పాల్గొన్నారు.పటేల్ సెంటర్లో నిర్వహిస్తున్న గణేశునికి స్వాగతం శోభాయాత్ర కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది.ఉత్సవ కమిటీ సభ్యులు,వినాయకుని భక్తులు,కళాకారులు,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మన సీఎం కోసం తహ తహ...

## చంద్రన్నలో ఎంత మార్పు..

తిరుపతి, సెప్టెంబర్ 1,సాధారణంగా రాజకీయాల్లో కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. సోషల్ మీడియా వచ్చాక నేతలు ప్రజలతో మమేకమైన తీరుపై తెగ ప్రచారం నడుస్తోంది. వైసిపి హయాంలో ఐపాక్ స్క్రిప్ట్ ప్రకారం నటీనటులు వచ్చేవారు. జగన్ పర్యటనల సమయంలో ఎలివేషన్ ఇచ్చేవారు. అయితే మొన్నటి జగన్ జైలు సందర్శన సమయంలో.. ఓ పదేళ్ల లోపు బాలిక అద్భుతంగా నటించడం.. తరువాత అది ఐ ప్యాక్ స్క్రిప్టు అని తేలడం కూడా వైసీపీని మరింత పలుచన చేసింది. ఇటీవల ఓ దివ్యాంగుడు మాదిరిగా వైసీపీ కార్యకర్త పింఛన్ తొలగించారంటూ చెప్పడం.. ఆయన దివ్యాంగుడు కాదని తేలడం కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసింది. తద్వారా గతంలో జగన్ ప్రజలతో మమేకం సమయంలో కూడా ఫేక్ అని అందరూ భావిస్తున్నారు. అయితే ఏపీ సీఎం చంద్రబాబు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. సామాన్య జనాలతో ఆయన మమేకం అవుతున్న తీరు మాత్రం ఆకట్టుకుంటోంది. ఎక్కడ ఫేక్ అని అనిపించేలా.. నిరూపించే పరిస్థితి లేకుండా సామాన్యులతో.. తనదైన సహజ రీతులతోనే చంద్రబాబు మమేకం అవుతున్నారు. చంద్రబాబు ఇప్పుడు సోషల్ మీడియాలో సైతం ఎలివేట్ అవుతూ వస్తున్నారు.2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీనవ్యాంధ్రప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రజల మధ్య ఎక్కువగా తిరిగారు. కానీ భద్రతాపరమైన కారణాలు, పాలనాపరమైన ఒత్తిడి నేపథ్యంలో ఆయన ఎక్కడికి వెళ్లినా.. తన పనులు చూసుకుని వెనుతిరిగేవారు. ప్రజలతో మాట్లాడే వారు కానీ.. అంతగా ఇంటరాక్షన్ కాలేకపోయేవారు. అయితే గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రయత్నించారు. కానీ అదంతా కృత్రిమ మేనని విమర్శలు వచ్చాయి. ఒకటి రెండు ఘటనలు కూడా వెలుగులోకి రావడంతో అది నిజమేనని ఎక్కువమంది నమ్ముతున్నారు.అయితే అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఘన విజయం సాధించారు చంద్రబాబుగత అనుభవాల దృష్ట్యా ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. వారితో కలిసి.. వారి పక్కనే కూర్చుని.. వారితో ముచ్చటించేందుకు ప్రయత్నిస్తున్నారు. అది కూడా చాలా చనువుగా ఉంటున్నారు. మన సీఎం అనుకునే స్థాయిలో అందరితో మమేకం అవుతున్నారు. ప్రతి నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని.. పేదల ఇంట ఎక్కువగా గడుపుతున్నారు. వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నారు. జిల్లాల సందర్శనకు వెళ్ళినప్పుడు ప్రైవేటు ఆటోలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తోటి ప్రయాణికులతో ముచ్చటిస్తున్నారు. అయితే ఈ విషయంలో చంద్రబాబు మారిన తీరు చూస్తుంటే ప్రతి ఒక్కరికి ముచ్చట వేస్తోంది. తమ కుటుంబ సభ్యుడని భావన వచ్చేలా చేస్తోంది.గతంలోనే కుప్పంకు కృష్ణా జలాలను తీసుకెళ్లే ప్రయత్నం చేశారు చంద్రబాబు. అయితే దానిని కొనసాగిస్తే చంద్రబాబుకు క్రెడిట్ దక్కుతుందని భావించారు జగన్మోహన్ రెడ్డి. ఆ ఈర్ష్యతోనే ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. కర్నూలుకి న్యాయ రాజధాని పేరుతో ఓట్లు దండుకునేందుకు సిద్ధపడ్డారు. కానీ ఆ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేస్తే సీమ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవచ్చు అన్న ఆలోచన చేయలేకపోయారు. వై నాట్ కుప్పం అంటూ చంద్రబాబు రాజకీయ పతనానికి పరితపించారే తప్ప.. వారికి నీరు ఇచ్చి ప్రజల అభిమానాన్ని పొందవచ్చు అన్న ఆలోచన చేయలేకపోయారు జగన్మోహన్ రెడ్డి. కేవలం ఈర్ష్య అనే అంశం జగన్మోహన్ రెడ్డికి ఆ పని చేయనివ్వలేదుఇప్పుడు చంద్రబాబుగురించి ఆలోచన చేస్తున్నారు రాయలసీమ ప్రజలు. ఎందుకంటే శ్రీశైలం నుంచి 700 కిలోమీటర్ల దూరం ప్రయాణించి.. కృష్ణా జలాలు శుక్రవారం కుప్పం కు చేరుకున్నాయి. దశాబ్దాలుగా కృష్ణమ్మ కోసం ఎదురుచూస్తున్న రాయలసీమ ప్రజలు ఈ దృశ్యాన్ని చూసి పులకించుకుపోయారు. తమ ఊర్ల మధ్య నుంచి కాలువలో మారుతున్న కృష్ణానది జలాలను చూసి ఆనందంతో పరవశించిపోయారు. రాయలసీమ జిల్లాల్లో టిడిపి కూటమి పార్టీల కార్యకర్తల సందరికి అవధులు లేకుండా పోయాయి. ఈ ఒక్క ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. పది లక్షల మందికి తాగునీరు కూడా అందనుంది ఈ ప్రాజెక్టు ద్వారా.. ఒకవైపు తెలంగాణ నుంచి అభ్యంతరాలు, మరోవైపు జగన్ ఈర్ష్య.. ఇవన్నీ చంద్రబాబులో పట్టుదల పెంచాయి. ఆయనకు ఎనలేని గుర్తింపు తీసుకొచ్చేలా చేశాయి.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com